# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
28-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 347

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సీబీఐ ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పు.. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందికర పరిస్థితిని సృష్టించింది. ఈ కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూతురు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను కోర్టు నిర్దోషిగా తేల్చినా.. ఆమె ఇప్పుడు తమ పార్టీలో లేకపోవడంతో ఏమీ మాట్లాడలేని పరిస్థితుల్లో గులాబీ పార్టీ నేతలు ఉన్నారు. కవిత ఇప్పుడు బీఆర్ఎస్ లో ఉండి ఉంటే.. కోర్టు తీర్పుతో వచ్చిన మైలేజీని పూర్తిగా ఆ పార్టీ నేతలు పొందేవారు. కానీ, ఆమె ఇప్పుడామె పార్టీలో లేకపోవడంతో బీఆర్ఎస్ నేతలు సంబరాలు కూడా చేసుకోలేని పరిస్థితులు నెలకొన్నాయి.



# బీఆర్ఎస్ చాన్స్ మిస్

## మద్యం కేసులో తీర్పుతో కవితకు మైలేజీ

- ఆమె బీఆర్ఎస్ లో ఉండి ఉంటే
- పార్టీకి ఎంతో కలిసొచ్చేదన్న అభిప్రాయాలు
- మద్యం కేసు వల్లే తాము అధికారం
- కోల్పోయామంటూ కేటీఆర్ ట్వీట్
- అన్న వ్యాఖ్యలను తిప్పికొట్టిన కవిత

తెలంగాణా రాజకీయాల్లో కీలక మలుపు చోటు చేసుకుంది. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సహా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు క్లీన్ చిట్ ఇచ్చింది. ఈ మేరకు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.

( క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో )

మిగతా 2లో



## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా..నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

పాలమూరులో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందనన కెటిఆర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని

2లో

# దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

## కేటాయించిన స్థలంలోనే చెత్త వేసేలా అవగాహన




హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీకి ప్రత్యేక చర్యలు

అవసరమైతే కిచన్‌లలో సిసి కెమెరాల ఏర్పాటుతో పరిశీలన

మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశంచేశారు. మున్సిపల్ అధికారులు మార్క్ చేసిన చోటనే చెత్త వేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేందుకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ఉన్న అన్ని స్ట్రీట్‌లైట్స్‌కు ప్రత్యేక నెంబర్ ఇచ్చి డ్యాష్ బోర్డుకు కనెక్ట్ చేయాలని సూచించారు.

- మిగతా 2వ పేజీలో



## ఆమ్ ఆద్మీని దెబ్బతీసే కుట్ర

ఢిల్లీలో మళ్లీ ఎన్నికలు జరపాలి

మీడియాతో అరవింద్ కేజ్రీవాల్

2లో

మిగతా 2లో



## కూకట్‌పల్లిలో గజం రూ.2.65 లక్షలు

హౌజింగ్ బోర్డు కాలనీలో వేలం వెర్రి



## విద్యా కమిషన్‌లో విద్యావేత్తలేరీ ?

విద్యావేత్తలే లేని కమిటీ నివేదికతో సాధించేదేమిటి

బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

మిగతా 2లో

# అమెరికా వీసా పాలసీల్లో గందరగోళం

45శాతం తగ్గిన విద్యార్థుల సంఖ్య

ఇండియన్ మేనేజ్‌మెంట్ కోరసులకు పెరిగిన డిమాండ్




**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లాలనేది ఒకప్పుడు ఎంతోమంది భారతీయ విద్యార్థుల కల. కానీ.. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. అమెరికాలో వీసాలపై నెలకొన్న అనిశ్చితి, ట్రంప్ పరిపాలనలో తీసుకుంటున్న నిర్ణయాలు అమెరికాకు

మిగతా 2లో

# అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధి

## సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహం

- డిమాండ్ ఉన్న పంటలపై రైతులకు అవగాహన
- ఉద్యానపంటలతో రాయలసీమకు ఆదాయాభివృద్ధి
- గత ఐదేళ్ల వైకాపా పాలనలో వ్యవసాయరంగం నష్టం
- వ్యవసాయ బడ్జెట్‌పై చర్చలో సిఎం చంద్రబాబు



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** జగన్ హయాంలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని

# రచ్చకెక్కిన విజయ్ వ్యక్తిగత జీవితం

భర్తతో మానసికంగా ఐదేళ్లుగా దూరంగా ఉన్నట్లు సంగీత వెల్లడి

ఇక వేగలేనంటూ చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టులో విడాకులకు దరఖాస్తు

రాజకీయంగా దెబ్బేనంటున్న పరిశీలకులు

**చెన్న, (క్రైమ్ మిర్రర్):** తమిళ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్ వ్యక్తిగత జీవితం చర్చనీయాంశంగా మారింది.

2లో




# అఫ్గాన్‌పై వైమానిక దాడులు ప్రారంభం

బహిరంగ యుద్ధం మొదలు పెట్టామన్న ఖవాజా

మధ్యవర్తిత్వానికి సిద్ధమని ప్రకటించిన ఇరాన్

**ఇస్లామాబాద్, (క్రైమ్ మిర్రర్):** పాకిస్థాన్- అఫ్ఘానిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. సరిహద్దుల్లో ఇరుదేశాల మధ్య భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పాక్ కీలక ప్రకటన చేసింది. అఫ్గాన్ పై బహిరంగ యుద్ధం ప్రారంభించినట్లు తెలిపింది. ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. 'మా సహనం నశించింది. ఇప్పుడు మాకు.. మీకు మధ్య బహిరంగ యుద్ధమే' అని అఎ÷-గానిస్థాన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. గురువారం రాత్రి అఫ్గాన్ దాడులకు బదులుగా పాక్ వైమానిక దాడులు ప్రారంభించింది. దీనికి 'ఆపరేషన్ గజబ్ లిల్ హక్'గా పేర్కొంది. కాబుల్‌లో మూడుసార్లు పేలుడు

మిగతా 2లో





# బీఆర్ఎస్ చాన్స్ మిస్

(మొదటి పేజీ తరువాయి)

ఈ కేసులో జైలు జీవితాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అనుభవించారు. అయితే తాజాగా కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేస్తూ, ఈ కేసులో ఉన్న 23 మంది నిందితులు తప్పు చేశారనే సాక్షాదారాలు సమర్పించలేదని రౌస్ అవెన్యూ కోర్టు స్పష్టం చేసింది. దీంతో కవిత రాజకీయ భవిష్యత్తుకు పెద్ద ఊరట లభించగా, జాగృతి నేతల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఢిల్లీ మద్యం విధానానికి సంబంధించిన వివాదాస్పద కేసులో సుదీర్ఘకాలంగా న్యాయపోరాటం సాగుతోంది. ఈ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా సహా, అధికారులు, వ్యాపారవేత్తలు నిందితులుగా చేర్చబడ్డారు. అందులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేరు కూడా ఉండటంతో రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. కవిత ఈ కేసులో ఉండటంతో పాటు, ఆ తర్వాత జరిగిన అనేక పరిణామాలతో కవిత బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెన్షన్ కు గురయ్యారు. ఆ తర్వాత తెలంగాణా జాగృతి ద్వారా ప్రజా క్షేత్రంలోకి వెళ్తున్న కవిత ప్రజలలో బలమైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారు. రాజకీయ పార్టీని త్వరలో ప్రకటించి, వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తామని చెప్పిన కవితకు ఇప్పుడు లిక్కర్ కేసులో క్లీన్ చిట్ రావటం ఆమెకు పెద్ద అవరోధం తొలగిపోయినట్టు అయ్యింది. కోర్టు తీర్పుతో




తెలంగాణ జాగృతి శ్రేణుల్లో హర్షాతిరేకం వ్యక్తమైంది. తమ నాయకురాలిపై వచ్చిన ఆరోపణలు రాజకీయ ప్రేరితమని వారు ఎప్పటి నుంచో వాదిస్తూ వచ్చారు. ఇప్పుడు కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంతో తమ వాదనలకు న్యాయం జరిగిందని భావిస్తున్నారు. కవిత రాజకీయ కార్యకలాపాలకు ఎలాంటి అడ్డంకులు లేవని, ఆమె మరింత చురుకుగా ప్రజాసేవలో పాల్గొంటారని జాగృతి నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**జాగృతికి కలిసివచ్చే అంశం**

ప్రస్తుత పరిణామం తెలంగాణ జాగృతికి పూర్తిగా కలిసివచ్చే పరిస్థితి ఉండగా.. బీఆర్ఎస్ మాత్రం దీంతో వచ్చే మైలేజీని కోల్పోయినట్లయింది. కవితపై మద్యం కేసు, ఆమె జైలుకు వెళ్లినందువల్లే గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందన్న అభిప్రాయంతో ఆ పార్టీ నాయకత్వం, శ్రేణులు ఉన్నాయి. అయితే కవిత జైలు నుంచి విడుదలయ్యాక చోటుచేసుకున్న పరిణామాలు, ఆమెను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడం, ఆమె సొంత పార్టీ పెట్టుకునే దిశగా ముందుకు సాగుతుండడంతో.. తాజా తీర్పుపై బీఆర్ఎస్ సంబరాలు చేసుకోలేని పరిస్థితి నెలకొంది. ఒకవేళ కవిత ఇప్పుడు బీఆర్ఎస్ లోనే ఉండి ఉంటే.. కచ్చితంగా ఢిల్లీ మద్యం కేసులో కోర్టు తీర్పు పరిణామాలను ఆ పార్టీ పూర్తి స్థాయిలో వినియోగించుకుని ఉండేది. రాజకీయంగా బీఆర్ఎస్ కు పెద్ద ఎత్తున మైలేజీ లభించి ఉండేది. ఇప్పుడు ఆ అవకాశం లేకపోగా.. మద్యం కేసు వల్లే బీఆర్ఎస్ ఓడిపోవాల్సి వచ్చిందంటూ ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ప్రకటనపై కవిత ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ ఓడిపోయింది మద్యం కేసు వల్ల కాదని, అహంకారంతోనే ఓడిందని అన్నారు. కేటీఆర్ ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోవాలని హితవు పలికారు.

## ఆమ్ ఆద్మీని దెబ్బతీసే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ఆమ్ ఆద్మీ పార్టీని నాశనం చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్‌షా కుట్ర పన్నారని, ఇప్పుడు దేశానికి వారు క్షమాపణ చెప్పాలని ఆప్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీవాల్ సహా 23 మంది నిందితులకు ప్రత్యేక కోర్టు విముక్తి కల్పించిన అనంతరం ఆయన తొలిసారి మీడియా ముందుకు వచ్చారు. ఢిల్లీలో మళ్లీ ఎన్నికల జరపాలని మోదీకి సవాలు విసిరారు.'ఏళ్ల తరబడి నేను నిజాయితీని కూడబెట్టుకున్నాను, డబ్బులు కాదు. అవినీతి, అవకతవకలకు పాల్పడలేదు. సీబీఐ, ఈడీ నాపై దాడి చేశాయి. ప్రాథమిక ఆధారాలు లేకుండా అరెస్టు చేశారు. ఇవాళ కోర్టు 600 పేజీల తీర్పులో ఈ కేసులో చిన్న సాక్ష్యం కూడా లేదని తేల్చిచెప్పింది. ఆమ్ ఆద్మీ పార్టీని అంతం చేయడానికి ఇద్దరు వ్యక్తులు... మోదీ, అమిత్‌షా కుట్ర పన్నారు. ఇవాళ ఆ ఇద్దరూ దేశానికి క్షమాపణలు చెప్పాలి' అని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీకి మళ్లీ ఎన్నికలు జరిపాలని, ఇందుకు మోదీ సిద్ధమేనా అని కేజ్రీవాల్ సవాలు విసిరారు. ఎన్నికల్లో 10 సీట్లకు మించి వాళ్లు గెలిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. కోర్టు తీర్పు అనంతరం కేజ్రీవాల్ సహా పార్టీ నేతలు రోడ్‌షో నిర్వహించారు.

## కూకట్‌పల్లిలో గజం రూ.2.65 లక్షలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించిన హౌసింగ్ బోర్డు వేలం మరోసారి రికార్డు సృష్టించింది. ఈ వేలంలో గజం భూమి ధర రూ.2.65 లక్షలకు చేరుకోవడం రియల్ ఎస్టేట్ రంగంలో సంచలనంగా మారింది. భారీ సంఖ్యలో బిడ్డర్లు పాల్గొనడంతో ప్లాట్లు, ప్లాట్లకు ఊహించని స్థాయిలో ధరలు నమోదయ్యాయి. ఈ వేలం ద్వారా మొత్తం రూ.24.26 కోట్ల ఆదాయం హౌసింగ్ బోర్డుకు లభించింది. ఇది నగరంలో రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు ఉన్న భారీ డిమాండ్‌ను స్పష్టంగా తెలియజేస్తోంది. కేపీహెచ్‌బీ కాలనీలో నిర్వహించిన ఈ వేలంలో ఓపెన్ ప్లాట్లకు భారీ పోటీ నెలకొంది. కనీస అప్‌సెట్ ధర గజానికి రూ.1.30 లక్షలుగా నిర్ణయించగా, బిడ్డర్ల మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో గజం ధర రూ.2.65 లక్షలకు చేరింది. ఇది ఆ ప్రాంతంలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక ధరగా అధికారులు పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో కేపీహెచ్‌బీ కాలనీకి ఉన్న ప్రాధాన్యం, అభివృద్ధి చెందిన మౌలిక వసతులు, మెట్రో, రహదారి సౌకర్యాలు ఈ ధరలు పెరగడానికి ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు. ఈ వేలంలో మొత్తం 40 మంది బిడ్డర్లు పాల్గొన్నారు. ప్రతి ప్లాట్, పఎ÷-లాట్ కోసం తీవ్రమైన పోటీ జరిగింది. ముఖ్యంగా ఫేజ్?1, ఫేజ్?2లోని ధర్మారెడ్డి కాలనీలో ఉన్న 4 ఓపెన్ ప్లాట్లకు భారీ డిమాండ్ పలికింది. ప్లాట్ల సంఖ్య పరిమితంగా ఉండటంతో బిడ్డర్లు అధిక ధరలకు కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చారు. ఇది ఆ ప్రాంతంలో పెట్టుబడులకు ఉన్న ఆకర్షణను సూచిస్తోంది. ఫేజ్15లోని సంపూర్ణం అపార్ట్‌మెంట్‌లో ఉన్న 8 ఎ÷-లాట్లను కూడా ఈ వేలంలో విక్రయించారు. 1400 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన ఎ÷-లాట్ గరిష్టంగా రూ.1.10 కోట్లకు అమ్ముడుపోయింది. ఈ ఎ÷-లాట్లకు అప్‌సెట్ ధర రూ.90 లక్షలుగా నిర్ణయించగా, బిడ్డర్ల పోటీ కారణంగా ధరలు గణనీయంగా పెరిగాయి. అన్ని ప్లాట్ల అప్‌సెట్ ధర కంటే ఎక్కువ ధరలకు విక్రయించటం విశేషం. ఈ వేలం ద్వారా హౌసింగ్ బోర్డుకు మొత్తం రూ.24.26 కోట్ల ఆదాయం వచ్చింది. ఇది తెలంగాణ ప్రభుత్వానికి పెద్ద ఆదాయ వనరుగా నిలిచింది. రియల్ ఎస్టేట్ రంగంలో కేపీహెచ్‌బీ కాలనీకి ఉన్న డిమాండ్‌ను ఈ వేలం మరోసారి నిరూపించింది. హైదరాబాద్‌లో భూమి, ఎ÷-లాట్ల ధరలు నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు ఈ ప్రాంతంపై ప్రత్యేక ఆసక్తి చూపుతున్నారు. కేపీహెచ్‌బీ కాలనీ హైదరాబాద్‌లో అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో ఒకటి. మెట్రో రైలు, ప్రధాన రహదారులు, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, షాపింగ్ మాల్స్ వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో ఈ ప్రాంతానికి భారీ డిమాండ్ ఉంది. ఇలాంటి వేలం పాటలు భవిష్యత్తులో కూడా కొనసాగితే, భూమి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.

## అమెరికా వీసా పాలసీల్లో గందరగోళం

వెళ్లి చదువుకోవాలనే భారతీయ విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లాయి. గ్రాడ్యుయేషన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన శ్వేతపత్రంలోని అంశాలు ఈ విషయాన్ని స్పష్టం చేశాయి. అమెరికా యూనివర్సిటీల్లో చదువుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్య ఆగస్ట్ 2025 నాటికి 45 శాతం తగ్గిందని శ్వేతపత్రంలో స్పష్టం చేసింది. అయితే.. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. ఇండియన్ గ్రాడ్యుయేషన్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్స్‌కు దరఖాస్తుల సంఖ్య అంతర్జాతీయంగా 25 శాతం పెరగడం విశేషం. వీసా పాలసీల్లో నెలకొన్న సమస్యలు, గందరగోళం కారణంగా.. ఉత్తర అమెరికా స్టడీ కారిడార్ ఆధిపత్యం దారుణంగా పడిపోయింది. ఈ పరిణామం.. ఆసియా దేశాలకు, ఐరోపా దేశాలకు అనుకూలంగా మారింది. అంతర్జాతీయంగా ఆసియా, ఐరోపా దేశాల్లో విదేశీ విద్యార్థుల దరఖాస్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. కెనడా, అమెరికా, జపలో వీసా విధానంలో మార్పులు, రాజకీయ పరిస్థితులు వీసా దరఖాస్తులు తగ్గడానికి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా..నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, ప్లలె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్టాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు.ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర పరిధిలో ఫుడ్ సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. హోటల్స్‌లోని కిచెన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. హోటల్స్‌కి రేటింగ్, సర్టిఫికేట్ ఇచ్చే విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్ వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు. నగరంలోని సిగ్నల్ జంక్షన్స్, సర్కిల్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టాలని సూచించారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలిని సీఎం రేవంత్‌రెడ్డిసూచన చేశారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. హోటల్స్ లోని కిచెన్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలి తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలన్నారు.

# రచ్చకెక్కిన విజయ్ వ్యక్తిగత జీవితం

ఆయన భార్య సంగీత సంచలన ఆరోపణలు చేశారు. ఐదేళ్ల కిందటే తాము మానసికంగా విడిపోయామని విజయ్ భార్య సంగీత అన్నారు. విజయ్‌కి ఓ నటితో వివాహేతర సంబంధం ఉందని ఆరోపించారు. ఆ నటితో విదేశాలకు, పార్టీలకు విజయ్ వెళ్తారని చెప్పుకొచ్చారు. విజయ్ తనను వేధింపులకు గురి చేస్తున్నారని.. ఇది ఇలాగే కొనసాగితే ఆ నటి పేరు బయటపెడతానంటూ సంగీత హెచ్చరించారు. వివాహేతర సంబంధం ఓ ద్రోహమని సంగీత ఫైర్ అయ్యారు. విజయ్ వివాహేతర సంబంధం గురించి 2021లో తెలిసిందని అన్నారు. ఆ నటితో సంబంధం తెంచుకుంటానని విజయ్ తనతో చెప్పారని ప్రస్తావించారు. మాట తప్పి ఆ సంబంధాన్ని కొనసాగిస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పదేపదే తమ మధ్య విభేదాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఆ నటికి మద్దతుగా విజయ్ మాట్లాడుతూ వచ్చారని.. ఆయన నిర్లక్ష్యం కారణంగా తాను ఒంటరినయ్యానని సంగీత పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన భార్య సంగీత చెంగల్‌పట్టు కుటుంబ



న్యాయస్థానంలో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారం తమిళనాడు రాజకీయ, సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివాహ జీవితం సజావుగా కొనసాగడం లేదని, వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. న్యాయస్థానం ఈ పిటిషన్‌ను స్వీకరించగా.. ఏప్రిల్ 20వ తేదీన కోర్టుకు హాజరుకావాలని విజయ్‌కు నోటీసులు జారీ చేసింది.విజయ్, సంగీత వివాహం 1999లో జరిగింది. సంగీత లండన్‌కు చెందిన తమిళ కుటుంబానికి చెందినవారు. విజయ్ నటుడిగా ఎదుగుతున్న సమయంలో ఆయన అభిమానిగా సంగీత పరిచయం అయ్యారు. ఆ పరిచయం ప్రేమగా మారింది. కుటుంబ సభ్యుల సమ్మతితో వీరిద్దరూ పెళ్లి చేసుకున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, వివాహమైన కొంతకాలం తర్వాతే ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు ప్రారంభమైనట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా వీరిద్దరూ వేర్వేరుగా జీవిస్తున్నారని సినీవర్గాల్లో ప్రచారం ఉంది. ప్రత్యేకంగా విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత వ్యక్తిగత జీవితంలో మార్పులు వచ్చాయని కొందరు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య విభేదాలు మరింత పెరిగినట్లు తెలుస్తోంది. ఇప్పుడు సంగీత విడాకులు కోరుతూ పిటిషన్ వేయడంతో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. విజయ్, త్రిషకు మధ్య సంబంధం ఉందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల తమిళనాడుకు చెందిన కొందరు రాజకీయ నేతలు సైతం ఇవే కామెంట్స్ చేశారు. విజయ్ త్రిష ఇంటిని విడిచి ప్రజల్లోకి రావాలంటూ బీజేపీ నాయకుడు నయినర్ నాగేంద్రన్ కామెంట్ చేశారు.

## అఫ్ఘాన్‌పై వైమానిక దాడులు ప్రారంభం

శబ్దాలు వినిపించాయని తాలిబన్ అధికారులు పేర్కొన్నారు. కాబుల్, కాందహార్, పక్తియా ప్రావిన్స్‌లలో వైమానిక దాడులు జరిగాయని అఫ్గాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబీహుల్లా తెలిపారు. అయితే, ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని వెల్లడించారు. పాక్‌పై చేపట్టిన దాడుల్లో 55 మంది ఆ దేశ సైనికులు చనిపోయారని అఫ్గాన్ ప్రకటించింది. అయితే, ఇస్లామాబాద్ దీన్ని తోసిపుచ్చింది. ఘర్షణల్లో ఇద్దరు పాక్ సైనికులు మరణించారని, మరో ముగ్గురు గాయపడ్డారని పేర్కొంది. ఇస్లామాబాద్ సైనికుల నిర్బంధంపై అఫ్గాన్ చేసిన ప్రకటనను పాక్ ప్రభుత్వ ప్రతినిధి మోషరఫ్ అలీ జైదీ ఖండించారు. అఫ్గాన్ సైనికులే 133 మంది మరణించారని.. 200 మందికి పైగా గాయపడ్డారన్నారు. తొమ్మిది మంది సైనికులను నిర్బంధించినట్లు తెలిపారు. ఇటీవల తమపై జరిగిన వైమానిక దాడులకు ప్రతీకారంగా పాక్‌పై అఫ్గాన్ విరుచుకుపడింది. ఇది ఇరుదేశాల మధ్య తాజా ఉద్రిక్తతలకు దారితీసింది. కాబుల్, పక్తియా, కాందహార్‌లోని పలు నగరాలపై వైమానిక దాడులు చేపట్టింది. రెండు దేశాల సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో 'సూసైడ్ స్క్వాడ్' అంటూ అఫ్గాన్ మీడియా విడుదల చేసిన చిత్రం ఆందోళన కలిగిస్తోంది. బక్తర్ న్యూస్ ఏజెన్సీ ఈ చిత్రాన్ని షేర్ చేసింది. వారంతా సూసైడ్ బాంబర్ల బెటాలియన్ అని భద్రతా వర్గాలను ఉటంకిస్తూ పేర్కొంది. వారంతా పేలుడు పదార్థాలు అమర్చిన దుస్తులు, కారు బాంబులతో ప్రధాన ప్రాంతాలను టార్గెట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించింది. మరోవైపు, పక్తియా, పక్తికా, ఖోస్ట్ వంటి సరిహద్దు ప్రావిన్సుల్లో పాక్ దాడులను ఎదుర్కొంటున్నామని తాలిబన్ ప్రతినిధి వెల్లడించారు. గురువారం పాక్ సైనిక స్థావరాలపై అఫ్గానిస్థాన్ దాడులు చేయడంతో తాజా ఘర్షణలు చెలరేగాయి. తాము చేసింది ప్రతీకారదాడులేనని తాలిబన్లు ప్రకటించుకున్నారు. ఆ వెంటనే పాక్ యుద్ధాన్ని ప్రకటించింది.

## అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవర ఆరోపణలు చేశారు. వ్యవసాయంలో జాతీయ జీడీపీలో ఏపీకి పదిశాతం వాటా ఉందని ప్రస్తావించారు. శుక్రవారం వ్యవసాయ రంగం బడ్జెట్‌పై అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడారు. పంచసూత్రాలు, అగ్రిటెక్ ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని తెలిపారు. డిమాండ్ ఉన్న పంటలను పండించేలా రైతులకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఉద్యాన పంటల్లో రాయలసీమను ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాయలసీమలో ఉద్యానపంటల దిగుబడుల్ని నాలుగు వందల మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి వెయ్యి మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచసూత్రాల ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని, కృత్రిమమేధ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. రైతు ఆత్మహత్యలు జరగకుండా.. చర్యలు చేపట్టామని ప్రకటించారు. ప్రకృతి సేద్యం వైపు 40 లక్షల మందిని మళ్లించాలనేది మా లక్ష్యం. ప్రస్తుతం ఉద్యాన పంటల కేంద్రంగా రాయలసీమ ఉంది. రాయలసీమలోని 20 లక్షల హెక్టార్ల ఉద్యానపంటల్ని 40లక్షల హెక్టార్లకు పెంచుతాం. దిగుబడులను వెయ్యి మిలియన్ టన్నులకు పెంచుతాం. రూ.30వేల కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టు ప్రారంభిస్తాం. మౌలిక వసతులకు రూ.70వేల కోట్లు ఖర్చు చేస్తాం. రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చేస్తాం. భూగర్భ జలాలు పెంచి నీటి నిర్వహణ సమర్థంగా చేపట్టాలి. రైతులు కూడా ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలి. అందరికీ ఇళ్లు ఇవ్వాలనేదే ప్రభుత్వ ఆలోచన. ఈ ఏడాది ఉగాదికి ముందే 3 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తాం. ఈ ఏడాది చివరినాటికి 10.6 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తాం అన్నారు.

# ఉత్సవాలకు ముస్తాబైన శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయం



## అక్కడ ఉన్నది శివలింగం మామూలు కాదు


**క్రైమ్ మిర్రర్, వేములపల్లి ప్రతినిధి:** కళ్యాణ ఉత్సవాలకు ఏడు శతాబ్దాల చరిత్ర ఉంది కళ్యాణ ఉత్సవాలకు ముస్తాబయింది శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయం అత్యంత వైభవంగా అలంకరించుకుంది. నాటి పల్లవి చాళుక్య రాజుల నుంచి ఆరంభమైన కళ్యాణ ఉత్సవాలు అదే స్ఫూర్తితో కన్నుల పండుగగా నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో ప్రతి ఏటా చేపడుతారు. ఎంతో చారిత్రాత్మక కట్టడం కాకతీయుల కాలంలోనే రూపుదిద్దుకున్న ఆలయం క్రీస్తుపూర్వం 14వ శతాబ్దంలోనే గణపతి దేవ చక్రవర్తి చేత నిర్మించిన కట్టడం దక్షిణ భారతదేశాన్ని పాలించిన రాజవంశంలో ఆమనగల్లును ఎలుబడి చేశారు పల్లవులు చాళుక్యులు శాఖలుగా చీలి రాష్ట్ర కుటుంబం అయ్యాయి సామాన్ర్త భాగమైన కాకతీయులు ఆమనగల్లు నుంచి ఆవిర్భవించినట్లు పురావాస్తు శాఖ శాసనాలు వెల్లడిస్తున్నాయి. దక్షిణ భారతదేశాన్ని పాలించిన రాజవంశంలో ఆమనగల్లును ఎలుబడి చేశారు. పల్లవులు, చాళుక్యులు శాఖలుగా చీలి రాష్ట్ర కుటుంబం అయ్యాయి. సామాన్ర్త భాగమైన కాకతీయులు ఆమనగల్లు నుంచి ఆవిర్భవించినట్లు పురావాస్తు శాఖ శాసనాలు వెల్లడిస్తున్నాయి. దక్కన్ గులాల్ నాయక్ ప్రొఫెసర్ మనమంద రామారావు కాకతీయ సంచిక పురావస్తు శాఖ రెడ్డి సంచిక పద్మనాయక్ చరిత్ర తదితర పుస్తకాల్లో ఆమనగల్లు చరిత్ర పొందుపరిచి ఉంది. ఎన్నో బిరుదులు ప్రతిష్టించి ఆమనగల్లు మండలం పరిపాలన బాధ్యతలు అప్పగించినట్లు చరిత్ర వెల్లడిస్తుంది. కాకతీయ రాజుల్లో గణపతి దేవ చరిత్ర ప్రసిద్ధుడు, ఈయన కాలంలో ప్రస్తుతం తెలుగు భాష మాట్లాడి భూభాగం కంచి నుంచి ఆరంభమై శ్రీకాకుళం వరకు రాజ్యపాలన సాగింది. గణపతి దేవుని తండ్రి మహా దేవరాజు సైన్యాధ్యక్షుడు కాకతీయుల దేవగిరి యాదవులకు జరిగిన యుద్ధంలో మరణించారు. తరతరాల కాలం నాటి చరిత్ర ఆమనగల్లు సొంతం చేసుకుంది. 910 శతాబ్ద కాలంలో రేచర్ల బ్రహ్మారెడ్డి సర్వ సైన్యాధిపతిగా ఆహ్వానింపబడి వరుసగా కాకతీయ గణపతి చక్రవర్తి కాలం వరకు వీరి ఎలుబడి సాగింది. అంతటి ఘన చరిత్రను సొంతం చేసుకున్న ఆమనగల్లు దేవాలయంలో భక్తులు ఎంతో ప్రీతి ప్రాంతంగా పూజలు చేయడం అనవాయితీ కాకతీయుల కాలంలో ఆమనగల్లు మండలం గా పిల్లలమర్రి అంతర్భాగంగా ఉండేదట అలనాడు దోపిడీ దొంగలు దాడులు అధికం కావడంతో గ్రామానికి చెందిన రైతు రేచర్ల చెవిరెడ్డి నాయకత్వంలో గ్రామ రక్షణ దళంగా ఏర్పడి గ్రామాన్ని దొంగల బారి నుండి రక్షించుకున్నట్లుగా తెలుస్తుంది అప్పుడు గణపతి దేవునికి నాడు తండ్రితో కలిసి వచ్చి దేవగిరి యాదవులకు బందీగా చిక్కిపోయాడు. దీంతో కాకతీయ రాజ్యం పతనమైంది. ప్రస్తుత వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన రేచర్ల బేతిరెడ్డి రుద్రారెడ్డి అన్నదమ్ములు అత్యంత ధైర్యసహసాలతో దేవగిరి యాదవులు చరిత్ర నందిగా ఉన్న గణపతి దేవుడిని విడిపించుకునేందుకు ఏడాదిన్నర కాలం పట్టింది. తిరిగి కాకతీయుల సింహాసనాన్ని గణపతి దేవుడు అధిష్టించారు. అన్నదమ్ముల ఇద్దరిదీ నిస్వార్థ సేవ ధైర్యసహసాలకు బుద్ధుడై ఆమనగల్లుకు బేతిరెడ్డిని సామంత రాజుగా నియమించారు. పిల్లలమర్రి నుంచి నాగులపాటి అన్నారం, వాడపల్లి పరిధి వరకు రుద్రా రెడ్డికి వరంగల్ జిల్లా ఎలకుర్తి హవేలీ పొలంపేట రాయప్ప టెంపుల్ విభాగానికి సామంతు రాజులుగా నియమించారు. బేతి రెడ్డికి ఇద్దరు కుమారులు నామిరెడ్డి చెవిరెడ్డి, ఓ రోజు బేతిరెడ్డి రుద్రారెడ్డి వరంగల్ వెళ్లి వస్తూ పిల్లల మర్రి వద్ద పెద్ద మర్రి వృక్షం కింద విశ్రాంతి తీసుకుంటుండగా చెట్టుపై గల పక్షులు గుడ్లగూబలు కొద్ది సమయంలో ప్రమాదం పొంచి ఉందని మర్రి వృక్షం నేలవాల్తుందన్న సంకేతాలు అందించాయట, వృక్షం అడుగు భాగంలో నిధి నిక్షేపాలు ఉన్నాయని సంభాషించుకున్న తీరును గమనించి బేతి రెడ్డి రుద్రారెడ్డిలు పక్కకు రాగా అదే నిజమైందట ఆ ధనంతోనే పిల్లలమర్రిలో త్రికుంటేశ్వర ఆలయం నాగులపాటి అన్నారంలో నాగేశ్వర ఆలయం వాడపల్లిలో మీనాక్షి అజ్ఞాతేశ్వరాలయం రామునికి ప్రీతిపాత్రమైన రామేశ్వరం రామలింగేశ్వర ఆలయాలు నిర్మించారు. బేతి రెడ్డి తదుపరి నామిరెడ్డి చెవిరెడ్డిలు పరిపాలించారు. నామిరెడ్డి పాలన గణపతి దేవునికి సంతానం కలిగి రుద్రమదేవి జన్మించింది. ఆ సమయంలో స్త్రీ కి రాజ్యపాలన చేసే ఆది కారం లేదు అయినప్పటికీ రుద్రమదేవినీ మగసంతానంగా నమ్మించి పాలన సాగించినట్లు చరిత్ర ఆధారాలు స్పష్టం చేస్తున్నాయి..

### ఎకరం నర స్థలంలో గుడి నిర్మాణం

గణపతి దేవ చరిత్ర ఆమనగల్లు విశిష్టతను దృష్టిలో ఉంచుకొని గుట్టపై ఎకరం ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయం శివలింగం ప్రతిష్టించినందుకుగాను తిప్పర్తి మండలం మామిడాల నుంచి తీసుకొస్తున్నండగా ఆలయ సమీపంలోకి రాగానే చెరువులో పడిపోయింది. ఇక వెలికితీయడం కష్టతరంగా భావించిన వేద పండితులు నిర్ణయించిన ముహూర్తానికి గోధుమ పిండితో శివలింగాన్ని సిద్ధం చేసి ప్రతిష్టించారు..

# చెన్నూర్ ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

## రూ. 50 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం.. మే నెలలో 100 పడకల ఆసుపత్రి ప్రారంభం: మంత్రి వివేక్ వెంకటస్వామి



**చెన్నూర్ ఫిబ్రవరి 27 (క్రైమ్ మిర్రర్) :** చెన్నూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం చెన్నూర్ మున్సిపల్ నూతన చైర్‌పర్సన్‌గా ఎన్నికైన పెద్దింటి పద్మ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌తో పాటు పాలకవర్గ సభ్యులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు నమ్మి అప్పగించిన బాధ్యతను గౌరవిస్తూ, కౌన్సిలర్లు ఎల్లప్పుడూ వార్డుల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని తక్షణమే పరిష్కరించే దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పట్టణ అభివృద్ధి కోసం ఇప్పటికే సుమారు రూ. 50 కోట్ల నిధులతో వివిధ పనులకు శంకుస్థాపన చేశామని మంత్రి వెల్లడించారు. అనేక వార్డుల్లో బోర్‌వెల్స్, సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే.. అమృత్ 2.0 పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తామని, గత ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుతో నిధులు దుర్వినియోగం చేసినా, తాము గోదావరి నుంచి శుద్ధ జలాల పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలో పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు చేపడతామని, కుల సంఘాల భవనాలకు ఇప్పటికే నిధులు కేటాయించామని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం మే నెలలో 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. శ్మశానవాటిక అభివృద్ధి కోసం రూ. 1.20 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా 100 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఇళ్ల సమస్యలపై ఇప్పటికే కేబినెట్‌లో చర్చించినట్లు మంత్రి తెలిపారు. రైతు సంక్షేమం దృష్ట్యా దేవులవాడ, బబ్బేరు, చెలుక గ్రామాలకు చెందిన రైతులకు రూ. 18 కోట్ల పరిహారాన్ని పంపిణీ చేశామన్నారు. మారెమ్మవాడలో రహదారి సమస్యను పరిష్కరించామని, రాబోయే ఆరు నెల్లో గోదావరి ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ప్రతి వార్డులో నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేసి చెన్నూరును అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




# రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన

## రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐ సి. హెచ్.రాజు




**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలకు అవగాహన పెంచుతూ రోడ్డు ప్రమాదాల నివారణపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐ సి. హెచ్.రాజు సూచించారు. శుక్రవారం రోడ్డు భద్రత వారోత్సవాలు అరివ్ అలివ్ ఫేస్-2లో భాగంగా శుక్రవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ లక్ష్మిగూడ ప్రాంతంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సి. హెచ్.రాజు మాట్లాడుతూ వాహనాదారులు ట్రాఫిక్ నియమనిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. కొందరి నిర్లక్ష్యం కారణంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపించవద్దు అన్నారు. అతివేగంగా వాహనాలు నడిపించడం వల్ల ప్రాణాలకు నష్టం వాటిల్లుతుందన్నారు. కార్లు నడిపించే సమయాల్లో తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలన్నారు. ద్విచక్ర వాహనాదారులు హెల్మ్? ధరించి వాహనాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# మెడికల్ సీట్ల పేరుతో వందమందికి మోసం

## ఇద్దరు కేటుగాళ్లను అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి: మెడికల్ సీట్లు ఇప్పిస్తామని చెప్పి దాదాపు 40 లక్షల రూపాయలు మోసం చేసిన ఘటన కుత్బుల్లాపూర్, పేట్ బాషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శుక్రవారం మోసానికి పాల్పడిన ఇద్దరు కేటుగాళ్లను పేట్ బాషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. జీడిమెట్ల విలేజ్ లోని ఓ బాధితుని ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు ఎస్. హెచ్ఓ తెలిపారు. ఈ కేసులో ఇద్దరు నిందితులు అర్వింద్ రావు(40), న్యూఢిల్లీ, వెంకటరావు(58) హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు. దేశవ్యాప్తంగా నీట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులే టార్గెట్ గా దాదాపు 100 మందిని మోసం చేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. దాదాపు 2 కోట్ల50 లక్షలకు పైగా మోసం చేసినట్టు పోలీసుల వెల్లడించారు.



# రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలు.

## ముస్లిం సోదరుల ఉపవాస దీక్షలు విజయవంతం కావాలి

**కోదాడ : ఫిబ్రవరి 27 (క్రైమ్ మిర్రర్)ూ:** ఇఫ్తార్ విందులు పుణ్య కార్యమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని 33వ వార్డులో మైనార్టీ నాయకులు అజ్మత్ , రెహ్మాత్ లు తమ తండ్రి రెడీమెట్ షాప్ జానీమియా జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందును కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మైనార్టీలకు పెద్ద పీట వేశామన్నారు. కోదాడలో ఈద్గా, ఖబరస్టాన్, షాది ఖానా లకు లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేశామన్నారు. మైనార్టీలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. రంజాన్ మాసం పవిత్రమైందని, ముస్లింల ఉపవాస దీక్షలు విజయవంతం కావాలన్నారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ,మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్,కౌన్సిలర్లు ఏసుపాదం , నేహా నాజ్, గంధం బాలేంద్ర పాండు,నాయకులు ఎర్నేని బాబు, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ జబ్బార్,కే ఎల్ ఎన్ ప్రసాద్, బాగ్దాద్ , బాజన్, షఫీ, ముస్తఫా, ఖాజా, షమ్మీ నయీం ఉన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులకు మెమెంటోలు అందజేత

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలి

## మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య




**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** విద్యార్థి దశ నుండే క్రీడలపై మక్కువ పెంచుకోవాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య అన్నారు. చీఫ్ మినిస్టర్స్ కప్ క్రీడలలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకవీడు నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది వారిలో పి. సందీప్ అనే విద్యార్థి రాష్ట్రస్థాయిలో జరిగిన వాలీబాల్ క్రీడల లలో సూర్యాపేట జిల్లా కెప్టెన్ గా ఎంపికై రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రదర్శన చూపించడం జరిగింది. అదేవిధంగా సూర్యాపేట జిల్లా బాలికల కబడ్డీ జట్టుకు 8వతరగతి విద్యార్థిని ముబీన కెప్టెన్ గా వ్యవహరించగా 9వ తరగతి విద్యార్థులు స్వాతి క్రీడాకారిణిగా రాణించి పలువురు ప్రశంసలు అందుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఈ ముగ్గురు విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా క్రీడలు మానసిక ప్రశాంతతకు శారీరకదు దృఢత్వానికి ఉపయోగపడతాయని విద్యార్థులు విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంపొందించడానికి బాగా ఉపయోగపడతాయని ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాధికారి కాటయ్య ఇంజమూరి అన్నారు .నారాయణపేట జిల్లా మక్తల్ లో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు క్రీడాకారులకు మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపేందర్ ,స్వప్న, సైదులు, శ్రీనివాస్ రెడ్డి ,నరేష్ పాల్గొన్నారు.



# మణికొండలో మంచినీటి బిల్లులపై ప్రభుత్వం, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి పరిష్కరించాలి

## మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యల తీసుకోవాలని మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ కోరారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతి చేశారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ డివిజన్--18 ద్వారా గత ఐదు సంవత్సరాలకు సంబంధించిన త్రాగునీటి బిల్లులను అక్రమంగా విధించిన చర్యలను రద్దు చేయడం, పాత బిల్లులకు మాఫీ, సడలింపు మంజూరు చేయాలన్నారు. మణికొండ ప్రాంతంలో గడిచిన ఐదు సంవత్సరాలకు సంబంధించిన త్రాగునీటి సరఫరా బిల్లులను అకస్మాత్తుగా స్తానిక ప్రజానీకంపై విధించడం సరికాదన్నారు. ఈ చర్య సహజ న్యాయ ససూత్రాలకు విరుద్ధంగా ఉందన్నారు. సరైన మీటర్ రీడింగులు, వినియోగ గణాంకాలు లేదా శాస్త్రీయ ఆధారాలు లేకుండానే అమలు చేయబడిందన్నారు. సంబంధిత నీటి కనెక్షన్ల గ్రామ పంచాయతీ పాలన లో బల్క్ సప్లై విధానంలో క్యాన్ నెంబర్లతో మంజూరు చేయబడిందన్నారు. 2021 సంవత్సరం చివరి వరకు గ్రామ పంచాయతీ ఈ బల్క్ సప్లై కనెక్షన్లకు సంబంధించిన బిల్లులను చెల్లించారన్నారు. 2025లో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ డివిజన్--18 వారు మణికొండ మున్సిపాలిటీపై భారీ బిల్లులు జారీ చేసినప్పటికి అవి చెల్లింపుకాలేదన్నారు. బహుళా పరిపాలనా సంస్థల మధ్య ఉన్న బాధ్యతా విభజన, ఆస్తి హక్కులు పైపులైన్ల ఏర్పాటులో గ్రామ పంచాయతీ/ మున్సిపాలిటీ పాత్ర, సిబ్బంది వేతన చెల్లింపులు వంటి అంశాలను పరిగణలోకి తీసుకున్నారా లేదా అన్న అంశాన్ని ప్రజలకు తెలియదన్నారు. రెండు సంస్థల మధ్య ఉన్న సమన్వయ లోపం సవరించుకోకుండా నేరుగా వినియోగదారులపై భారాన్ని మోపడం న్యాయ పద్ధతి కాదన్నారు. ముఖ్యంగా బలహీన వర్గాల కాలనీలపై భారీ బిల్లులు విధించడం, అలాగే ఐదు సంవత్సరాల బకాయిలు చెల్లించకపోతే నీటి సరఫరా నిలిపివేస్తామని హెచ్చరించడం, ట్యాంకర్ బుక్కింగ్ నిలిపివేయడం వంటి చర్యలు అన్యాయమైనవన్నారు. అసమంజసమైనవి, రాజ్యాంగబద్ధ హక్కులకు భంగం కలిగించేవి అన్నారు. తాగునీటి జీవన హక్కులో అంతర్భగమని భారత రాజ్యాంగంలోని అర్టికల్ 21 పరిధిలో సుప్రింకోర్టు పలు తీర్పుల్లో స్పష్టం చేసిందన్నారు. సంబంధిత అధికారులకు, మేనేజింగ్ డైరెక్టర్‌కి కూడా పలుమార్లు ప్రతినిధుల ద్వారా వినతులు సమర్పించినప్పటికి ఎటువంటి సానుకూల చర్యలు తీసుకోలేదన్నారు. ముఖ్యమంత్రి, హైదబాద్ మెట్రో వాటర్ వర్క్స్ చైర్మన్ హోదాలో, ఈ అంశాన్ని సానుభూతి, మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కోరారు.



# కంటి శుక్లాలతో బాధపడుతున్న వారికి ఉచితంగా కంటి వైద్య శిభిరం

### కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్‌ముదిరాజ్

**గండిపేట(క్రైం మిర్రర్):** కంటి శుక్లాలతో బాధపడుతున్న వారికి ఉచితంగా కంటి వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్‌ముదిరాజ్ తెలిపారు. మార్చి 1వ తేదీ ఆదివారం బండ్లగూడ ప్రభుత్వ పాఠశాలలో ఈ వైద్య శిభిరం ఉంటుందన్నారు. వైద్య శిభిరానికి హజరైయ్యే వారు ముందుగా పేర్ల నమోదు చేసుకోని కంటి పరీక్షలు పూర్తయ్యాక ఆపరేషన్ అవసరమైన వారికి డాక్టర్లు సూచించిన మరో రోజు కంటి శుక్షాల ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తారన్నారు. ఈ కంటి వైద్య శిభిరాన్ని యోగక్షేమం వహామ్యహం చారిటబుల్ ట్రస్ట్, సాదూరం కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి 2 గంటల వరకు కొనసాగుతుందన్నారు. వైద్య శిభిరంలో నిపుణులైన కంటి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి కంటి శుక్షాల సమస్య ఉన్న వారిని గుర్తిస్తారని తెలిపారు. ఆపరేషన్ అవసరమైన వారికి డాక్టర్ల సూచన మేరకు తదుపరి రోజున ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్లు నిర్వహించడంతో పాటు మందులు అందజేస్తారన్నారు. ఉచిత శిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నెక్నాంపూర్‌లో ప్రభుత్వ స్థలాన్ని కాపాడిన హైడ్రా






**గండిపేట(క్రైం మిర్రర్):** నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ నెక్నాంపూర్‌లో 2700 గజాల ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు కాపాడారు. సుమారు 54 కోట్ల విలువైన భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి హైడ్రా అధికారులు తమ ఆదీనంలోకి తీసుకోని బోర్డులు ఏర్పాటు చేశారు. నెక్నాంపూర్‌లో 59.14 ఎకరాల ప్రభుత్వ భూమి 2002లో సచివాలయ ఉద్యోగులకు కేటాయించారు. 2007లో ప్రభుత్వ అనుమతితో హుడా లేఅవుట్‌ను చేపట్టారు. లేఅవుట్ ప్రకారం 2700 గజాలు పార్కు, ప్రజాఅవసరాల కోసం కేటాయించారు. పార్కు స్థలాన్ని ప్లాట్లుగా మార్చి విక్రయించిన కబ్జాదారులు ప్రజాఅవసరాల స్థలంలో పునాధులు, పిల్లర్లు వేసి స్లాబ్‌కు సిద్ధమైన నిర్మాణలు చేపడుతున్నారు. కాలనీ వాసులు మున్సిపాలిటీ, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి అక్రమ నిర్మాణాల తొలగింపు చేపట్టారు. అదనంగా అమ్మిన ఐదు ప్లాట్లో తాత్కలిక షెడ్ల తొలగించారు. మొత్తం 2700 గజాల భూమి చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి పబ్లిక్ స్పేస్‌గా బోర్డులు ఏర్పాటు చేశారు.

# హైదరాబాద్‌కు చేరుకున్న నూతన వధువరులు

### సినీ హీరో, హిరోయిన్ విజయ్ దేవరకొండ, రష్మిక



గండిపేట(క్రైం మిర్రర్): నూతన వధువరులు సినీ హీరో, హీరోయిన్ విజయ్ దేవరకొండ, రష్మికలు శుక్రవారం హైదరబాద్‌కు చేరుకున్నారు. రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో ఘనంగా వివాహ వేడుకలు నిర్వహించుకున్న ఈ యువజంట అనంతరం ఇండిగో విమానంలో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయానికి చేరుకున్న నూతన వధువరులను అభిమానులు, శ్రేయోభిలాషులు ఘనంగా స్వాగతం పలికారు.

# కాటేదాన్‌లో ఘనంగా శ్రీ శ్యామ్ మిత్ర మండల్ నిషాన్ యాత్ర

## యాత్రలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి

గండిపేట(క్రైం మిర్రర్): మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాటేదాన్‌లో శ్రీ శ్యామ్ మిత్ర మండల్ నిషాన్ యాత్ర ఘనంగా కొనసాగింది. కాటేదాన్ నుంచి శివరాంపల్లి రాందేవ్‌బాబా దేవాలయం వరకు పాదయాత్రలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాటేదాన్ కార్యాలయం ఆవరణలో వారు బీజేపీ నాయకులతో కలిసి పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మండల్ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఆ రాందేవ్ బాబా కృపాకటాక్షాలు ప్రజలందరికీ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ పాండుయాదవ్, దత్తు, సీనియర్ నాయకులు రాహుల్, భాస్కర్, మాజీ డివిజన్ అధ్యక్షులు అడికే జనార్ధన్, నర్సిరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, రామారావు, రమేష్‌రెడ్డి, కిరణ్, శ్యామ్, శేఖర్, రాంబాబు, రమేష్, దీపక్, అగర్వాల్, సచిన్, శంకర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా ఎంజీఐటీ వార్షికోత్సవ వేడుకలు



**గండిపేట(క్రైం మిర్రర్):** గండిపేటలోని మహాత్మాగాంధీ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం రెండవ రోజు నిర్మాణ-2026 సందర్భంగా ఐడియా ఇంక్యుబేటర్, వాయిల్ హంట్, లైవ్ జైవ్, మ్యూజికల్ చెయర్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.సుధాకర్‌రెడ్డి పాల్గొని జ్యోతిప్రజ్వాలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎంజీఐటీలో తన 25 సంవత్సరాల ప్రయాణాన్ని స్మరించుకున్నారు. ఎంజీఐటీలో భాగస్వామిగా ఉండటం తనకు గర్వకారణమని తెలిపారు. సంస్థ అభివృద్ధి కోసం తమవంతు కృషిని అందించిన అధ్యాపకులు, సిబ్బందిని ఆయన అభినందించారు.



అలాగే ఉదారంగా సహకరించిన బోర్డు సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ విభాగాధిపతి, నిర్వాణ-2026 ఉపాధ్యక్షురాలు ప్రొఫెసర్ రమాబాయి మాట్లాడుతూ గత 29 సంవత్సరాలలో ఎంజీఐటీ ఎలా అభివృద్ధి చెందిందో, విద్యార్థులు తమ అసలు సామర్థ్యాన్ని గుర్తించుకునే విధంగా సంస్థ ఎలా దోహపడిందో వివరించారు. ఈ రెండు రోజులలో నిర్వహించిన అన్ని కార్యక్రమాల గురించి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వికాసానికి ఇలాంటి కార్యకలాపాలు ఎంతో అవసరమని వెల్లడించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎంజీఐటీలో 100కిపైగా డాక్టరేట్‌లు పొందిన అధ్యాపకులు ఉండటం, ఆ సంస్థ ప్రతిభా ప్రమాణం, నాణ్యతకు నిదర్శనమని అన్నారు. ప్రస్తుత కాలంలో విమర్శనాత్మక ఆలోచన, సమస్యల పరిష్కార నైపుణ్యం, నైతిక సందిగ్ధతలను సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యం అత్యంతసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల అధ్యాపకులు చేసిన ప్రచురణలు, పొందిన పీహెచ్‌డీలపై సంక్షిప్త నివేధికను ఆయన సమర్పించారు. ఈ కార్యక్రమంలో గూగుల్ డైరెక్టర్ సురేష్‌కుమార్, ఆర్.శివప్రసాద్‌రెడ్డి, డాక్టర్ సి.హెచ్.వినయ్‌కుమార్ పి.లలిత తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు, సిబ్బంది సమన్వాయంతో పని చేయాలి

### రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ మంద మకరంద్

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది సమన్వాయంతో పని చేయాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ మంద మకరంద్ తెలిపారు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ శుక్రవారం అన్ని సర్కిల్స్ డిప్యూటీ కమిషనర్లతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జోన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వాహణ, ప్రజల ఫిర్యాదుల పరిష్కారంపై సుధీర్ఘంగా చర్చించారు. ఈ సమావేవంలో రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని వివిధ సర్కిల్ డిప్యూటీ కమిషనర్లు, ఇతర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ముజ్జుగూడెంలో ఈద్గా (సంగే బునియాద్) శంకుస్థాపన

## ఈద్గా నిర్మాణంతో ఈద్ నమాజ్ లకు విస్తృతమైన సౌకర్యం

## రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ



**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** నేలకొండపల్లి మండలంలోని ముజ్జుగూడెంలో మస్జిదే సాది పక్కన సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో ఈద్గా ప్రార్థనా స్థలం (సంగే బునియాద్) నిర్మాణానికి శుక్రవారం రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆర్‌పీవీ ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. స్థానికంగా ముస్లిం సమాజానికి ప్రధాన ప్రార్థనా స్థలానికి ఆనుకొని ఉన్న మస్జిదే సాది సమీపంలో ఈ ఈద్గా నిర్మాణం జరగడం వల్ల పండుగల సందర్భంగా ఈద్ నమాజ్‌లకు విస్తృతమైన సౌకర్యం కలుగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ముజ్జుగూడెం యూనిట్ అధ్యక్షులు షేక్ ఖాజామియా, షేక్ జానీమియా, చోట ఖాజా, ఉస్మాన్, యాకూబ్, అయాన్ తదితరులు పాల్గొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నజీరుద్దీన్, నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని, ఖమ్మం పట్టణ టూ టౌన్ బాధ్యులు అల్లాహ్ బకాష్, ఇతర ప్రముఖులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా నిర్మాణం పూర్తయిన తర్వాత నేలకొండపల్లి మండలంలోని యావత్ ముస్లిం సమాజానికి ఈ స్థలం ఎంతో ఉపయోగకరంగా ఉండనుందని పలువురు సంతోషం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మికపరమైన అద్భుత కార్యక్రమానికి సహకరించిన వారందరికీ రాజ్యాంగ పరిరక్షణ వేదిక స్థానిక నాయకత్వానికి గ్రామ మైనారిటీ సోదరులకు, గ్రామస్తులకు సయ్యద్ సాదిక్ అలీ అభినందనలు తెలిపారు.



# రాంరెడ్డిపల్లిలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

## చిన్నారులు, గర్భిణుల సంక్షేమమే ధ్యేయం... సర్పంచ్ లపంగి నర్సింహా

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో అంగన్‌వాడీ నూతన భవన నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ లపంగి నర్సింహా ముఖ్య అతిథిగా హాజరై, భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం కింద సుమారు 12 లక్షల రూపాయల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు. గ్రామంలోని చిన్నారులకు, గర్భిణులకు మెరుగైన వసతులు, పోషకాహార పంపిణీకి అనువైన వేదికను కల్పించడమే లక్ష్యమని సర్పంచ్ నర్సింహా అన్నారు. సొంత భవనం అందుబాటులోకి రావడం వల్ల, అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ సులభతరం కావడమే కాకుండా, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని, స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిధులతో గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, ఉప సర్పంచ్ పొగాకు పెద్ద సైదులు, ఐసీడీఎస్ సూపర్వైజర్ యశోద, అంగన్వాడి టీచర్ రంగినేని శారద, పంచాయతీ కార్యదర్శి నజీర పాల్గొన్నారు. అలాగే వెన్నమనేని సుధాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కారింగు నర్సింహా, మాజీ ఎంపీపీ పాముల యాదయ్య, మాజీ సర్పంచ్ నక్క వెంకటయ్యతో పాటు, వార్డు మెంబర్లు లపంగి మహేందర్, ఎరుకల నిరంజన్, కొత్త లింగస్వామి, వల్లపు హైమా భాస్కర్, భీమనగోని మల్లమ్మ యాదయ్య, పంతులు ఉప్పు శివకోటి, బండి హనుమంతు, రావుల రాములు, సిరుపంగి శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# సత్యాగ్రహ దీక్షలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** దేశ రాజధాని ఢిల్లీలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నిరసన జ్వాలలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఏఐ సమ్మిట్ సందర్భంగా యువజన కాంగ్రెస్ ను దేశవ్యాప్తంగా దోషిగా చిత్రీకరించే ప్రయత్నంలో భాగంగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చీబ్ ను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. అక్రమ అరెస్టులను ఖండిస్తూ ఢిల్లీలోని యువజన కాంగ్రెస్ కార్యాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ పాల్గొని తన వాణి గట్టిగా వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తూ యువజన కాంగ్రెస్ నేతలను అక్రమంగా అరెస్టులు చేస్తూ తీవ్ర భయాందోళనలకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెల్ల సాయి, యువజన కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# లార్డ్స్ హై స్కూల్ లో విజ్ఞాన అవగాహన కార్యక్రమం




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిల్లెలగూడలోని లార్డ్స్ హై స్కూల్‌లో "కాగ్నిజాన్స్--26" పేరుతో విజ్ఞాన, అవగాహన ప్రదర్శన కార్యక్రమంలో మిస్సైల్స్ కు చెందిన సాంకేతికత, మానవ జీవనశైలి, టెర్రరిజం, దేశభద్రత, జాతీయ ఐక్యత, పోషకాహారం వంటి అవగాహన కార్యక్రమాలతో పాటు ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్ సొసైటీ ఆధ్వర్యంలో లైవ్ స్నేక్ షోలో వివిధ రకాల పాములను చూపించి వాటి పట్ల ఉన్న అపోహలు మరి జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రీమ్ ఎక్స్ప్లోర్ ఇన్నోవేట్ అనే థీమ్‌తో విద్యార్థుల ప్రతిభను, సృజనాత్మకతను, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. ఈ కార్యక్రమంలో ఆర్‌సీఐ (రిటైర్డ్) డీన్ డా. కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భారత మాజీ రాష్ట్రపతి డా. ఏ.పి.జే. అబ్దుల్ కలాం ఆధ్వర్యంలో అభివృద్ధి చెందిన క్షిపణులపై ప్రేరణాత్మక ప్రసంగం అందించారు. గౌరవ అతిథులుగా లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ బబ్బురి సతీష్ పాల్గొని విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.

# డిపిఆర్ఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన రామన్నపేట మండల విలేకరుల సంఘం



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలానికి చెందిన మండల విలేకరుల సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు డిపిఆర్ఓ ని మర్యాదపూర్వకంగా కలిసి వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ కూడా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వంభర పత్రిక రిపోర్టర్ దేవిరెడ్డి సత్తిరెడ్డి, తెలంగాణ గళం రిపోర్టర్ కెవిఎస్ రాజు, తొలి అక్షరం పత్రికా రిపోర్టర్ నోముల శంకర్, మన ప్రగతి పత్రిక రిపోర్టర్ సంతోష్ కుమార్, వెలుతురు పేపర్ రిపోర్టర్ రమేష్ గౌడ్, ప్రజా అక్షరం రిపోర్టర్ సంగిశెట్టి పాండు,వే2న్యూస్ రిపోర్టర్ తలారి గణేష్, విశ్వంభర వలిగొండ రిపోర్టర్ కనకాచారి, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ చౌరస్తా వద్ద లారీ బీభత్సం.. ఘటన స్థలంలో ఎస్పీ విచారణ

## రోడ్డు ప్రమాదాలపై ఎస్పీ సీరియస్..జంక్షన్ వద్ద తక్షణ భద్రతా చర్యలకు ఆదేశం



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** గురువారం రాత్రి నార్కట్‌పల్లి పట్టణ పరిధిలోని, నల్లగొండ చౌరస్తా జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో, బండల లారీ వాహనం అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న, మెడికల్ షాప్ దుకాణంలోకి దూసుకెళ్లిన ప్రమాద ఘటనపై, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్, శుక్రవారం ఉదయం ప్రమాద స్థలాన్ని ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన కారణాలను అధికారుల ద్వారా తెలుసుకుని, సీసీ కెమెరా ఫుటేజీలు తదితర అంశాలపై సమగ్ర విచారణ చేయాలని ఆదేశించారు.ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఘటన స్థలంలో ఉన్న రోడ్డు నిర్మాణం, ట్రాఫిక్ నియంత్రణ పరిస్థితులు, హెచ్చరిక బోర్డుల లేమి తదితర అంశాలను పరిశీలించి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత రోడ్డు సేఫ్టీ అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా జంక్షన్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, హెచ్చరిక బోర్డులు పెంచడం, రాత్రి వేళల్లో మెరుగైన లైటింగ్ ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ సిబ్బంది పర్యవేక్షణ పెంచడం వంటి చర్యలను తక్షణం, అమలు చేయాలని ఆర్.అండ్.బి అదికారులను ఆదేశించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఎస్పీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని, రాత్రి వేళల్లో జాగ్రత్తగా వాహనాలు నడపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్పి వెంట డీఎస్పీ నల్లగొండ శివరాం రెడ్డి, ఎస్ఐ విష్ణు, స్థానిక సర్పంచ్ భరత్, ఇతర పోలీసు అధికారులున్నారు.


# భారతీయ హస్తకళలకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ

## సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులకు "మిమి క్రాఫ్ట్స్"లో ఉచిత శిక్షణ



**చౌటుప్పల్.ఫిబ్రవరి 27. క్రైమ్ మిర్రర్:** భారతీయ హస్తకళలు ఎంతో ప్రాచీనమైనవని, ఈ కళలకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉన్నట్లు ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ కే కృష్ణమూర్తి తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం సామాజిక విజ్ఞాన కళాశాలలో దుస్తులు డిజైన్ల తయారీ కోర్సు చదువుతున్న విద్యార్థులకు చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం టెక్స్ టైల్ పార్కులోని మిమి క్రాఫ్ట్స్ లో గురువారం ఆయన ఉచితంగా స్క్రీన్ ప్రింటింగ్, బ్లాక్ ప్రింటింగ్, బాతిక్ ప్రింటింగ్ లలో శిక్షణ నిచ్చారు. భారతీయ హస్తకళలు ఎంతో గొప్పవని వివరించారు.పూర్వకాలం నాటి ప్రింటింగ్ పద్ధతులను నేటి తరానికి అనుగుణంగా మార్పులు చేసి ఫ్యాషన్ వస్త్రాలను రూపొందిస్తే ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని తెలిపారు.వస్త్రాలు దుస్తుల తయారీలో నిత్య నూతనంగా వ్యవహరించాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా డిజైన్లను దుస్తులను మార్పులు చేయాలని సూచనలు ఇచ్చారు. సామాజిక విజ్ఞాన కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీ పూజ మాట్లాడుతూ...తమ కళాశాలలో పాఠాలతో పాటు క్షేత్రస్థాయిలో కార్యశాలలు ప్రత్యక్ష శిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పారు.నైపుణ్యాన్ని పెంచుకుంటే ఫ్యాషన్ డిజైనర్లుగా ఇంటర్ ప్రిన్యూర్లుగా టీచింగ్ ఫ్యాకెల్టీలుగా ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు.మిమి క్రాఫ్ట్స్ నిర్వాహకురాలు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# పేదల గుడిసెలను కూల్చిన పాపం ముగ్గురు మంత్రులు కి కాంగ్రెస్ పార్టీకి తప్పకుండా తగులుతుంది

## బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్

**ఖమ్మం(ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో):** పేదల గుడిసెలను కూల్చిన పాపం ముగ్గురు మంత్రులు కి కాంగ్రెస్ పార్టీకి తప్పకుండా తగులుతుందని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ అన్నారు. ఖమ్మంలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ వస్తే పక్కా ఇల్లు వస్తుందని ఆశపడి కాంగ్రెస్ కి ఓట్లు వేసిన పేద ప్రజలు పేయిడ్ ఆర్టిస్టులు అయ్యారా? నిరుపేదలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి భూదాన్ స్థలాల్లో కూడా పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చి ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రుల ఒత్తిడి మీదకే మరిచాడా..?బిఆర్ఎస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్న ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులకు ఖమ్మం జిల్లాలో బహిరంగ ప్రజా చర్చకు రావాలని సవాలు చేసిన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.వెలుగుమట్ల బాధితుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. బాధితులను పరామర్శించేందుకు వచ్చిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అలాగే ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా మిత్రులకు జిల్లా కమిటీ



తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.వెలుగుమట్లలో జరిగిన ఘటన కేవలం కొద్దిమంది సమస్య కాదని ఇది రాష్ట్రవ్యాప్తంగా పేదలు ఎదుర్కొంటున్న అన్యాయానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్ల కూల్చివేతలు జీవనాధారాల నాశనం వంటి ఘటనలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం జిల్లా నాయకులు ఆర్జేసి కృష్ణ ఉప్పల వెంకటరమణ బిచ్చల తిరుమల రావు గుండ్లపల్లి శేషు మహమ్మద్ తాజుద్దీన్ బంక మల్లన్న లింగన్న బోయిన సతీష్ బలుసు మురళి కృష్ణ సద్దాం షేక్ మహమ్మద్ రఫీ నారమళ్ళ వెంకన్న ఆర్యంపులి వీరభద్రం మరియు తదితరులు పాల్గొన్నారు.



## 100 రోజుల తర్వాత రీ-పోస్టుమార్టం చేయడంపై ఎమ్మార్పీఎస్ అధినేత ఆగ్రహం

### నిందితులను కాపాడేందుకే పోలీసుల జాప్యం

**కోదాడ ఫిబ్రవరి 27 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ పట్టణంలో 100 రోజుల క్రితం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన (లాకప్ డెత్) కర్ల రాజేష్ మృతదేహానికి ఎట్టకేలకు రీ-పోస్టుమార్టం నిర్వహించడాన్ని ఎమ్మార్పీఎస్ పక్షాన స్వాగతిస్తున్నామని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ తెలిపారు. శుక్రవారం బీబీనగర్ ఎయిమ్స్ వైద్యుల బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రక్రియపై ఆయన స్పందిస్తూ, ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగంపై విమర్శలు గుప్పించారు.

**ఉద్దేశపూర్వక జాప్యంపై మండిపాటు:** "రాజేష్ మరణించిన మొదటి వారంలోనే రీ-పోస్టుమార్టం చేసి ఉంటే మృతికి గల కారణాలు స్పష్టంగా తెలిసేవి" అని మంద కృష్ణ పేర్కొన్నారు. కాలం గడిచేకొద్దీ మృతదేహం కుళ్ళిపోయి, ఒంటిపై ఉన్న గాయాలు కనపడకుండా పోతాయనే దురుద్దేశంతోనే పోలీసులు 100 రోజుల పాటు కాలయాపన చేశారని ఆరోపించారు. జాతీయ ఎస్సీ కమిషన్ రెండు నెలల క్రితమే ఆదేశాలు జారీ చేసినప్పటికీ, పోలీసు యంత్రాంగం వాటిని బేఖాతరు చేయడం వెనుక నిందితులను కాపాడే కుట్ర దాగి ఉందని ధ్వజమెత్తారు.

**ఎస్సీ కమిషన్ నోటీసుల వల్లే కదలిక:** ఫిబ్రవరి 19న ఎస్సీ కమిషన్ మరలా నోటీసులు ఇవ్వడంతోనే ఇప్పుడు పోలీసులు హడావిడిగా రీ-పోస్టుమార్టం చేస్తున్నారని, మరి గత 90 రోజులుగా ఎందుకు మౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "మా డిమాండ్లను, కమిషన్ ఆదేశాలను పట్టించుకోకుండా ఇన్నాళ్లూ జాప్యం చేయడం అంటే ఉద్దేశపూర్వకంగా నిందితులకు కొమ్ముకాయడమే" అని దుయ్యబట్టారు.

**అధికారుల కుట్రలను బట్టబయలు చేస్తాం:** రీ-పోస్టుమార్టం నివేదికలో కేవలం వాస్తవాలు మాత్రమే ఉండాలని, న్యాయం గెలిచేలా రిపోర్టు ఉండాలని మంద కృష్ణ స్పష్టం చేశారు. "పై అధికారులు ఇప్పటికే ఈ కేసును తారుమారు చేసేందుకు కుట్రలకు తెరలేపారు. ఒకవేళ ఎవరైనా నివేదికను ప్రభావితం చేయాలని చూస్తే, అన్ని ఆధారాలతో సహా వారిని బట్టబయలు చేస్తాం" అని హెచ్చరించారు.

**నివేదికపైనే అందరి దృష్టి:** బీబీనగర్ ఎయిమ్స్ ఫోరెన్సిక్ నిపుణులు డాక్టర్ ప్రగ్నేష్ పార్మర్ బృందం అందించే నివేదిక ఆధారంగా తమ తదుపరి కార్యాచరణ ఉంటుందని మంద కృష్ణ తెలిపారు. రాజేష్ కుటుంబానికి పూర్తిస్థాయి న్యాయం జరిగే వరకు, దోషులు కటకటాల వెనక్కి వెళ్లే వరకు ఎమ్మార్పీఎస్ పోరాటం ఆపబోదని స్పష్టం చేశారు.

## పోతుగంటి బుచ్చయ్య చిత్ర పటానికి ఘన నివాళులు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రజక సహకార సంఘం సీనియర్ సభ్యులు పోతుగంటి బుచ్చయ్య దశదినకర్మ సందర్భంగా, బుచ్చయ్య చిత్రపటానికి రజక సంఘం నాయకులు, సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు వెల్మినేటి మురళీ,మాజీ అధ్యక్షుడు వెల్మకన్నే సత్యనారాయణ, నమస్తే తెలంగాణ విలేకరీ వెల్మినేటి నగేష్,వెల్మినేటి శ్రీనివాస్, పైళ్ల రాములు, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## యాదాద్రి,జనగాం జిల్లాల కలెక్టర్ లను కలిసిన భువనగిరి ఎంపీ చామల



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మరియు జనగాం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నీ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం మార్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. జిల్లాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

# విద్యార్థులు సైన్స్ పరిశోధనల లపై మక్కువ పెంచుకోవాలి. డాక్టర్ లకిరాజు హరిత







**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి 27:** స్థానిక ఎస్సార్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ విశ్వవిద్యాలయం నిజామాబాద్ భౌతిక శాస్త్ర విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ అయిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్కరాజు హరిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు "విత్ ఆర్ విఠౌట్ సైన్స్"అనే అంశంపై విస్తృత ఉపన్యాసం చేశారు.

ఈ కార్యక్రమం నకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మహమ్మద్. జకీరుల్లా మాట్లాడుతూ సైన్స్ మానవగతిని మార్చిందని, కృత్రిమ మేధా మరియు క్వాంటం కంప్యూటర్ వంటి రంగాలలో విద్యార్థులు పురోగతి సాధించాలని పిలుపునిచ్చారు. భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి అనిత మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో జాతీయ సైన్స్ దినోత్సవం (చీఫ్ఆశీఆఝశ్రీ రాఎఅవఅఎవ ఋఎం) ప్రాముఖ్యత ఎంతో ఉంది. ఫిబ్రవరి 28న సర్ సి.వి. రామన్ గారు 'రామన్ ఎఫెక్ట్'ను కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకుని మనం ఈ రోజును జరుపుకుంటాము.

**నేటి టెక్నాలజీ యుగంలో సైన్స్ ప్రాముఖ్యతను ఈ క్రింది అంశాల ద్వారా అర్థం చేసుకోవచ్చు:**

1. మూఢనమ్మకాల నిర్మూలన

సైన్స్ కేవలం ప్రయోగాలు మాత్రమే కాదు, అది ఒక ఆలోచనా విధానం. సమాజంలో పేరుకుపోయిన మూఢనమ్మకాలను తొలగించి, ప్రతి అంశాన్ని తార్కిక కోణంలో (Logical thinking) చూడటానికి సైన్స్ మనకు సహాయపడుతుంది.

**2. ఆరోగ్య రంగంలో విప్లవం**

నేడు మనం ఎదుర్కొంటున్న కొత్త రకాల వ్యాధులకు (ఉదాహరణకు కోవిడ్ వంటివి) వ్యాక్సిన్లు మరియు చికిత్సలను కనుగొనడంలో సైన్స్ కీలక పాత్ర పోషిస్తోంది. జెనెటిక్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో వైద్య రంగం ఎంతో అభివృద్ధి చెందుతోంది.

**3. పర్యావరణ పరిరక్షణ**

గ్లోబల్ వార్మింగ్ మరియు కాలుష్యం వంటి సమస్యలకు పరిష్కారాలను సైన్స్ చూపుతోంది. సౌర శక్తి, పవన శక్తి వంటి పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం పెరగడానికి సైన్స్ పరిశోధనలే కారణం.

**4. విద్యార్థుల్లో జిజ్ఞాస పెంపొందించడం**

రేపటి తరానికి సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడం ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం. కళాశాలలో సైన్స్ ఎగ్జిబిషన్లు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయవచ్చు.ఈ ఏడాది ప్రాముఖ్యత (2026 Context) నేటి కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) మరియు స్పేస్ టెక్నాలజీ వంటి రంగాలు మన జీవితాలను శాసిస్తున్నాయి. మన దేశం ఇస్రో (×ూ=ూ) ద్వారా అంతరిక్ష రంగంలో సాధిస్తున్న విజయాలు సైన్స్ పట్ల మన బాధ్యతను మరింత గుర్తుచేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎనిమిది రకాల పోటీలలో విద్యార్థులు భాగ్యస్వామ్యం ప్రశంసిస్తూ విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం కన్వీనర్ సూరంపల్లి రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులను సైన్స్ పట్ల ఆకర్షించడంలో మరియు వారి నైపుణ్యాలను వెలికి తీయడంలో ఈ కార్యక్రమం విజయవంతమైందని తెలియజేశారు.తదుపరి విజేతలందరికీ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, ఏ ఎల్ ఎన్ శాస్త్రి , భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ బి శ్రీనివాస్, డాక్టర్ కె కిరణ్ కుమార్ , శ్రీ బి రాజశేఖర్ , శ్రీ పి ధర్మయ్య, శ్రీమతి అనురాధ లతోపాటు వివిధ అధిపతులు, అందరూ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## కర్ల రాజేష్ మృతదేహానికి ఎయిమ్స్ వైద్యులచే రీ-పోస్టుమార్టం

**కోదాడ : ఫిబ్రవరి 27 (క్రైమ్ మిర్రర్):** కోదాడ పట్టణంలో సంచలనం సృష్టించిన కర్ల రాజేష్ మృతి కేసులో శుక్రవారం కీలక ఘట్టం పూర్తయింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీబీనగర్ ఎయిమ్స్ (ఏఐఐఎంఎస్) వైద్య నిపుణుల బృందం కోదాడలో రాజేష్ మృతదేహానికి పునః శవపరీక్ష (రీ-పోస్టుమార్టం) నిర్వహించింది. ఎయిమ్స్ ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి (హెచ్ ఓ డి) డాక్టర్ ప్రగ్నేష్ పార్మర్ నేతృత్వంలో డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ అశ్వినిలతో కూడిన బృందం ఈ ప్రక్రియను పూర్తి చేసింది. నల్గొండ డీఎస్పీ జి. రవి పర్యవేక్షణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.రాజేష్ కేసులో వాస్తవాలను దాచిపెడితే సహించం.. కుట్రలను బట్టబయలు చేస్తాం మంద కృష్ణ మాదిగ





## శిశు మరణాలను తగ్గించాలి

### జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కే రామకృష్ణ

**చౌటుప్పల్. ఫిబ్రవరి 27. క్రైమ్ మిర్రర్:** జన్మించిన శిశువుల ఎవరు మరణించి రాదని, వారి మరణాన్ని గల కారణాలను ఆదిలోనే గుర్తించి అంతమొందించాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కే రామకృష్ణ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన వైద్య సమావేశంలో వారు పాల్గొని తంగడపల్లి, నారాయణపురం, పోచంపల్లి, వర్కట్పల్లి పరిధిలో చిన్న పిల్లల మరణాలపైన సంబంధిత వైద్యాధికారులతో సమావేశం ఏర్పాటుచేసి నివారించదగ్గ కారణాలను గుర్తించి శశి మరణాల రేటును తగ్గించాలని తెలిపారు. ప్రసూతి సమయం కంటే ముందే డెలివరీ, నిమోనియా, పోషకాహార లోపంతో జన్మించిన చిన్నపిల్లలు పలు కారణాలతో మరణించుచున్నారని ముందస్తుగా వైద్యాధికారులు, సూపర్వైజర్స్, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంఎస్ లు దీనిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ కాటంరాజు, డాక్టర్ జ్యోతి, డాక్టర్ అశ్విని కుమార్, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ రవీనా, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# సేవానిరతికి సన్మానం.. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండ

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మానవత్వం





**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పనిచేసి, పదవి విరమణ పొందుతున్న పోలీసు అధికారులు ఎస్ఐ దుర్గా రెడ్డి, ఏఎస్ఐలు ఫరీద్, నిరంజన్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖలో విధులు నిర్వహించడం, ఒక బాధ్యతాయుతమైన సేవ అని, ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణలో వారు చేసిన కృషి ఎంతో ప్రశంసనీయమని తెలిపారు. విధుల్లో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ, నిబద్ధతతో పనిచేసిన ఈ అధికారుల సేవలు, పోలీస్ శాఖకు ఆదర్శప్రాయమన్నారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ వారికి శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. అలాగే ఇటీవల విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన, పోలీస్ సిబ్బంది షేక్ తాయూబ్, మరియాదాస్ ల కుటుంబ సభ్యులు సభానా, లక్ష్మిలను పరామర్శిస్తూ, వారికి ఆర్థిక సహాయంగా మంజూరైన చేయూత చెక్కును, జిల్లా ఎస్పీ పోలీస్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించి, విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన సిబ్బంది సేవలను స్మరించుకుంటూ, వారి త్యాగం పోలీస్ శాఖకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మంజూరైన ఆర్థిక సాయంతో పాటు, పోలీస్ సంక్షేమ నిధి ద్వారా కూడా సహాయం అందించనున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. మరణించిన సిబ్బంది కుటుంబాలకు అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పిల్లల విద్య, కుటుంబ భద్రత వంటి అంశాలలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, ఏవో శ్రీనివాస్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, కుటుంబ సభ్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





## ఇఫ్తార్ విందులో పాల్గొన్న శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 27 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ వాంబే కాలనీ లోని బ్లాక్ అఃశీ.15 వాసులు ఇబ్రహీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇఫ్తార్ విందు కార్యక్రమానికి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




### ఢిల్లీ లో ఆల్ ఇండియా ఎన్ ఎస్ యు ఐ నూతన నాయకత్వాన్ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ప్రతినిధులు

తెలంగాణ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 27 (క్రైమ్ మిర్రర్) :** దేశ రాజధాని ఢిల్లీలోని ఎంపీ క్వార్టర్స్‌లో ఆల్ ఇండియా నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ నూతనంగా నియమితులైన నాయకుడు వినోద్ శంకర్ జీని తెలంగాణ రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్, జాతీయ సమన్వయకర్త మన్నె జీవన్, రాష్ట్ర నాయకులు కుందన్ యాదవ్, వెంకటేష్, సాయికిరణ్, రిత్విక్ తదితరులు పాల్గొన్నారు. నాయకత్వ బాధ్యతలు స్వీకరించిన వినోద్ జాఖర్ జీకి వారు శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. నూతన నాయకత్వంలో ఎన్ ఎస్ యు ఐ జాతీయ స్థాయిలో విద్యార్థుల సమస్యలను మరింత బలంగా, స్పష్టంగా, పోరాట పటిమతో ప్రస్తావిస్తుందని తెలంగాణ ప్రతినిధులు విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యార్థుల హక్కులు, సమాన అవకాశాలు, రాజ్యాంగ విలువల పరిరక్షణలో వినోద్ జాఖర్ జీ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశం దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలకు కొత్త ఉత్సాహం నింపడంతో పాటు, తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ స్థాయిలో సమన్వయం మరింత బలపడే దిశగా ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.

## ప్రగతి ధర్మారంలో ఘనంగా పెంటపర్తి లక్ష్మి నరసింహారెడ్డి పదవి విరమణ వేడుక

### హాజరై శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 27 (క్రైమ్ మిర్రర్) :** ప్రగతి ధర్మారం గ్రామంలో పెంటపర్తి లక్ష్మి నరసింహారెడ్డి పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు భారీ సంఖ్యలో హాజరై ఆయనకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మి నరసింహారెడ్డి 34 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా ప్రభుత్వ ఉపాధ్యాయునిగా సేవలందించి వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన మహనీయుడని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన వ్యక్తిగా ఆయన పేరు ప్రతిష్ఠలు సంపాదించారని తెలిపారు. పిల్లలతో ఆటపాటల మధ్య విద్యాబోధనను ఆనందదాయకంగా మార్చి, సహచర సిబ్బందితో కలిసిమెలిసి పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన చేసిన సేవలు అమూల్యమైనవని, అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడంలో ఆయన పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మి నరసింహారెడ్డి దంపతులను శాలువాతో సన్మానించి స్మృతిచిహ్నాలు అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, తోటి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. లక్ష్మి నరసింహారెడ్డి దంపతులు నిండా నూరేళ్ళ అష్టైశ్వర్యాలతో, ఆరోగ్యసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జీవించాలని జనంపల్లి పురేందర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, వజ్ర శేఖర్ రెడ్డి, రమేష్, వెంకటేశ్వర్ రెడ్డి, ముఖ్యమిత్రుడు జి. నర్సింగరావు, సుధాకర్ రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొని నరసింహారెడ్డికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం హర్షాతిరేక వాతావరణంలో ముగిసింది.

## కుట్రలు పటాపంచలు కడిగిన ముత్యం కవిత



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఢిల్లీ లిక్కర్ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు రౌస్ అవెన్యూ కోర్టులో భారీ ఊరట లభించడం సత్యం గెలిచిందనడానికి నిదర్శనమని రంగారెడ్డి జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి తెలిపారు. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా కవితక్కపై సీబీఐ మోపిన తప్పుడు అభియోగాలన్నింటినీ న్యాయస్థానం కొట్టివేసి, ఆమెకు 'క్లీన్ చిట్' ఇవ్వడాన్ని తెలంగాణ జాగృతి శ్రేణులు, తెలంగాణ ప్రజానీకం ముక్తకంఠంతో హర్షిస్తున్నారు. ?సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి జితేందర్ సింగ్ వెలువరించిన ఉత్తర్వులు కుట్రదారులకు పెద్ద చెంపదెబ్బ. కవితతో పాటు ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న 23 మంది నిందితులు తప్పు చేశారనడానికి దర్యాప్తు సంస్థలు ఎలాంటి సాక్ష్యాధారాలు చూపలేకపోయాయని కోర్టు కుండబద్దలు కొట్టింది. ?నిజం నిప్పులాంటిదని ఎప్పటికైనా గెలిచి తీరుతుందని ఈ తీర్పు ద్వారా మరోసారి రుజువైంది. కవితపై జరిగిన కుట్రలు నేడు పటాపంచలయ్యాయి. కడిగిన ముత్యంలా, మరింత రెట్టించిన ఉత్సాహంతో కవితక్క బయటకు రావడం తెలంగాణ ప్రజలకు, జాగృతి కుటుంబ సభ్యులకు ఎంతో సంతోషాన్ని ఇస్తోందని న్యాయవ్యవస్థపై మాకున్న నమ్మకం ఈ తీర్పుతో మరింత బలపడిందని కప్పాటి తెలిపారు.

## ఇంటి తాళం పగులగొట్టి విదేశీ కరెన్సీ చోరీ....






**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** మియాపూర్‌లో ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన గృహ యజమాని ఇంట్లోకి చొరబడి గుర్తు తెలియని వ్యక్తులు విదేశీ కరెన్సీతో పాటు దుస్తులు అపహరించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం ప్రాజయ్ షెల్టర్స్, బీకే ఎన్‌క్లేవ్‌కు చెందిన పర్వతం శ్రీనివాసులు రెడ్డి (54) ఈ నెల 22న కార్యాలయ పనిమీద మెదక్‌కు వెళ్లగా, 25న ఉదయం తన ఇంటి తాళం పగులగొట్టి లోపల సామాను చిందరవందరగా పడివున్నట్లు పొరుగువారు ఫోన్‌లో సమాచారం ఇచ్చారు. వెంటనే ఇంటికి చేరుకున్న ఆయన పరిశీలించగా 800, మలేషియా రింగిట్ 680, వెస్ట్ ఆఫ్రికా ఘానా కరెన్సీ సీడి 1,600, థాయ్ బాత్ 200, సింగపూర్ డాలర్లు 150తో పాటు కొన్ని దుస్తులు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఇద్దరు మైనర్లు కాగా, ప్రధాన నిందితుడిగా బొల్లారం ప్రాంతానికి చెందిన యువకుడిని అరెస్టు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. నిందితుల వద్ద నుంచి సీడి 600, 400, సింగపూర్ కరెన్సీ 20 స్వాధీనం చేసుకోవడంతో పాటు ఘటనకు ఉపయోగించిన స్కూటీ, మొబైల్ ఫోన్‌ను కూడా పోలీసులు సీజ్ చేశారు. మిగిలిన నిందితుల పాత్రపై విచారణ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ ఫోకస్

### మైనర్లకు వాహనమిస్తే కఠిన చర్యలు.. హుజూర్ నగర్ ఎస్ఐ మోహన్ బాబు



**క్రైమ్ మిర్రర్,హుజూర్ నగర్ :** హుజూర్నగర్ లో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ ఫోకస్ పెట్టడం జరిగిందని ఎస్సై మోహన్ బాబు తెలిపారు. అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా మండల వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రోడ్డు నియమ నిబంధన పట్ల ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని ఎస్సై అన్నారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎస్పీ నర్సింహ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలో మైనర్ డ్రైవింగ్ చిన్న పిల్లలు వాహనాలు తొలకంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రులు చేసే నేరమని రోడ్డు ప్రమాదాలకు గురైతే తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సరదా కాస్త విషాదమవుతుందని సూచించారు. అనేకచోట్ల మైన డ్రైవింగ్ రోడ్డు ప్రమాదాలు నమోదు అవుతూ మంది పిల్లలు మృత్యువాత పడుతున్నారని వికలాంగులుగా అవుతున్నారని గుర్తు చేశారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో వారికి వాహనాలు ఇవ్వకూడదని కోరారు. మండల వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్ పై ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తామని ఎవరైనా మైనా డ్రైవింగ్ చేస్తూ దొరికినట్లైతే అలాంటి వారిపై మరియు ప్రోత్సహిస్తున్న వాహన యజమానిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కేజ్రీవాల్ పై కేసులు బీజేపీ కుట్ర

### ఆమ్ఆద్మీ పార్టీ పాలేరు ఇంచార్జ్ పసుమర్తి శ్రీను




**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** నేలకొండపల్లి ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజీవాల్ పై తప్పుడు కేసులు బీజెపీ కుట్రేనని ఆమ్ ఆద్మీపార్టీ పాలేరు ఇంచార్జీ పసుమర్తి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... ఢిల్లీ లిక్కర్ స్కాం లో కేజ్రివాల్ న్యాయస్థానం క్లీన్చిట్ ఇచ్చిందని అన్నారు. నీతి, నిజాయితీగా ఉన్న వారిని దెబ్బతీయాలని బీజేపీ అనేక కుట్రలు పన్నారని అన్నారు. కానీ ప్రజాస్వామ్యంలో న్యాయం గెలిచిందని పేర్కొన్నారు. న్యాయస్థానం తీర్పుతో బీజెపీ కి చెంప పెట్టు అన్నారు. బీజెపీ ని త్వరలోనే ఆఫ్ పార్టీ ఉడేస్తుందని అన్నారు. త్వరలో జరగనున్న 5 రాష్ట్రాలలో బీజెపీ 5 తగిన బుద్ధి చెబతారని అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను వాడుకుని ప్రజల నిధులు దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్యం ను 'బూరీ చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా బీజేపీ తీరు మారాలని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని కోరారు

## నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం తక్కువ ఫీజు తో యాజమాన్యం అందించాలి:: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ ఫిబ్రవరి 27 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ గ్రామీణ పట్టణ నిరుపేద ప్రజలకు హాస్పటల్ యాజమాన్యం తక్కువ ఫీజుతో కార్పొరేట్ వైద్యం అందించాలని కోదాడ శాసనసభ్యురాలు నలమాక పద్మావతి రెడ్డి ,ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు అన్నారు అత్యాధునిక వైద్య సేవలను అందించే లక్ష్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ నారాయణ శుక్రవారము వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద ,మధ్యతరగతి ప్రజలకు తక్కువ ఫీజుతో నాణ్యమైన వైద్యం అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు. వైద్యో నారాయణో హరి అనే సూక్తిని స్మరిస్తూ, వైద్యాన్ని కేవలం వ్యాపారంగా చూడకుండా సామాజిక దృక్పథంతో రోగులకు సేవలు అందించాలన్నారు కోదాడలో వైద్య సేవలు అందించేందుకు హాస్పటల్ ప్రారంభించిన నిర్వాహకులను ఆమె అభినందించారు హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ కొల్లు కార్తీక్ , కొల్లు శారద శ్రీనివాస్ వైద్యులు కోదాడ మున్సిపల్ 30వ వార్డు కౌన్సిలర్ కారంగుల ఉమా అంజన్న గౌడ్ చిలుకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ కొళ్ళు పుల్లమ్మ నాగయ్య, కోదాడ పట్టణ వైద్యులు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## శ్రీరామ ఆలయ నిర్మాణానికి 80 వేల ఆర్థిక సహాయం

### దాత తల్లోజు యాదగిరి చారి

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామములో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ గుడి దర్వాజ తలుపులు చేయించుటకు తల్లోజు యాదగిరి చారి తండ్రి పాండురంగ చారి ముందుకు వచ్చి తన వంతు సహాయంగా ఆలయ కమిటీ చైర్మన్ వట్టి కోటి యాదయ్యకు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 80,000/- అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రామాలయ గుడి కమిటీ చైర్మన్ వట్టికోటి యాదయ్య మాట్లాడుతూ ఇదేవిధంగా దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించగలరు అని కోరారు. ఈ కార్యక్రమంలో దాత తండ్రి తల్లోజు పాండురంగ చారి స్థానిక సర్పంచ్ జంపాల లక్ష్మి సైదులు, ఉపసర్పంచ్ బుషిపాక యాదయ్య, పొలగోని సత్తయ్య, తెరటి రామచంద్రం, గొల్ల బోయిన జంగయ్య, ఏకుల ముత్యాలు, వట్టి కోటి రాములు, మల్లయ్య, బుషిపాక గోపాలు, కొండపల్లి రమేష్, గోపు ఈదయ్య, నరసింహ, అండాలు, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు

## లార్వెన్ బాడ్మింటన్ అకాడమీ ను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం డివిజన్ శ్రీ లక్ష్మి నగర్ లో కాలనీలో రాహుల్ రెడ్డి, సుభాష్ రెడ్డి, రవీష్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన లార్వెన్ బాడ్మింటన్ అకాడమీ ని బిఆర్ ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారీకర దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని, ప్రతీ ఒక్కరూ ఏదో ఒక క్రీడ పట్ల ఆసక్తిని కనబరిచినట్లయితే శారీరక దృఢత్వాన్ని కలిగి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు యాదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దొడ్ల శ్రీను, శ్రీనివాస్, అమృతా, బషీరుద్దీన్, అజయ్, సిద్దు, మన్నె గుణేష్, గుమ్మడి ప్రసాద్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, సిద్ధార్థ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, అఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ లకు సన్మానం



**క్రైమ్ మిర్రర్,నేరేడుచర్ల :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు శుక్రవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవలు అత్యంత ప్రశంసనీయం అని, ఎన్నో సంవత్సరాలుగా సమాజ సేవలో ముందుండి అవసరమైన వారికి సహాయ సహకారాలు అందిస్తున్న సంస్థగా లయన్స్ క్లబ్ గుర్తింపు పొందిందని అన్నారు. తమను సన్మానించినందుకు లయన్స్ క్లబ్ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గుగులోతు రవి నాయక్,యారవ లక్ష్మి శ్రీను, కొణతం మంజుల చిన్న వెంకటరెడ్డి,నన్నెపంగ శ్రీనివాస్,వాసజ్యోతి, , తాళ్లలావణ్య సురేష్ రెడ్డి, ఇంజమురి శ్రీకాంత్, ఇంజమూరి వెంకటమ్మ,షాహిన్ హుస్సేన్, అబ్దుల్ కలీమ్ బొలిశెట్టి లక్ష్మయ్య,ఆరూరి విజయలక్ష్మి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి క్లబ్ సభ్యులు సూరిబాబు, మూలగుండ్ల వెంకటరెడ్డి, చిలకరాజు శీను, లాయర్ విశ్వనాథం, కందిబండ శ్రీనివాస్, కొనతం ఆదిరెడ్డి, శంకరాచారి, బాల వెంకటేశ్వర్లు, శావయ్య,నీలా శ్రీనివాస్,గుండా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ల ఆరోగ్యమే ప్రయాణికుల భద్రత..

### పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.

### చూపు బాగుంటేనే ప్రయాణం సురక్షితం.

### డ్రైవర్లకు కంటి అద్దాల పంపిణీ చేసిన ఎస్పీ శరత్ చంద్ర పవార్.





**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** రోడ్డు ప్రమాదాలను తగ్గించి సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో హాలియా పట్టణ కేంద్రంలో, అర్రీవ్ ఎలైవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా ఆటో, బస్సు, లారీ, ఇతర వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ లు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం డ్రైవర్ల నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడం వలననే జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రివేళల్లో చూపు సమస్యల కారణంగా, ప్రమాదాలు అధికమవుతున్నాయని పేర్కొన్నారు. అందుకే డ్రైవర్లు నిరంతరం కంటి పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లకు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాల పంపిణీ, బీపీ, షుగర్ వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేసి, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ..హాలియా పట్టణ కేంద్రంలో ఇటువంటి ప్రజాప్రయోజన కార్యక్రమం నిర్వహించడం, అభినందనీయమని, డ్రైవర్లు ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని కోరారు. పట్టణంలో నేర నియంత్రణ, ప్రజల భద్రత దృష్ట్యా హాలియా మున్సిపాలిటీ, వైస్ చైర్మన్ సీసీ కెమెరాలను స్పాన్సర్ చేసారు. పట్టణంలోని ముఖ్య కూడళ్ల వద్ద, రద్దీ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను నిరోధించడం, అనుమానాస్పద కార్యకలాపాలను పర్యవేక్షించడం సులభతరం అవుతుందని తెలిపారు. ఈ సహకారం పోలీస్ శాఖకు మరింత బలోపేతంగా ఉండనుందని పేర్కొన్నారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలను ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ, సురక్షిత ప్రయాణాన్ని కొనసాగించాలని కోరుతోందన్నారు.. ఈ ప్రమాదాలను ప్రజల సహకారంతోనే గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, హాలియా సీఐ సతీష్ రెడ్డి, నాగార్జున సాగర్ సీఐ శ్రీను నాయక్, హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్, డిటిఆర్బి రిటైర్డ్ సీఐ అంజయ్య, పోలీస్ అధికారులు, వైద్య సిబ్బంది, లయన్స్ క్లబ్, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యులు, ప్రమాదాలకు గురై మృత్యువాత పడిన బాధిత కుటుంబాలు, ప్రజలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సర్పంచ్‌లకు అధికార పార్టీ నిధులు మంజూరు చేయడం లేదు

### గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులు

### వివక్ష చూపుతున్నారని విమర్శ

### సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షులు ఎర్ర సోమిరెడ్డి



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు (ఎం) ఫిబ్రవరి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి విషయంలో అధికార ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతోందని బీఆర్ఎస్ పార్టీకి చెందిన మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు,లింగరాజు పల్లి గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచ్‌లు ఉన్న గ్రామాలకు నిధుల మంజూరులో ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. నిధుల నిలిపివేత: గ్రామాల్లో మురుగు కాల్వలు, సిసి రోడ్లు మరియు మంచినీటి సౌకర్యాల కోసం గతంలో మంజూరైన నిధులను కూడా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయడం లేదని సోమిరెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి కుంటుబాటు: నిధులు లేకపోవడంతో గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహించడం కూడా కష్టతరంగా మారిందని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. రాజకీయ వివక్ష: కేవలం రాజకీయ కారణాలతోనే బీఆర్ఎస్ సర్పంచ్‌లు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామాలను విస్మరిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు నమ్మి ఓట్లేసి మమ్మల్ని గెలిపించారు. కానీ ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా మమ్మల్ని ఉత్సవ విగ్రహాలుగా మారుస్తోంది. బిఆర్ఎస్ మద్దతుతో గెలిచిన నూతన సర్పంచ్‌లకు, అధికార కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల విషయంలో మొండిచేయి చూపుతోందనే ఆరోపణలు రాజకీయ దుమారం రేపుతున్నా గ్రామీణ ప్రాంతాల్లో పట్టు సాధించేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య పోరు సర్పంచ్‌ల నిధుల మంజూరు వద్దకు వచ్చి ఆగిపోయింది. బిఆర్ఎస్ సానుభూతిపరులు సర్పంచ్‌లుగా గెలిచిన గ్రామాలకు నిధుల కేటాయింపులో ప్రభుత్వం వివక్ష చూపుతోందని, కాంగ్రెస్ మద్దతుదారులు గెలిచిన గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు ఎస్డిఎఫ్ వేగంగా అందుతుండగా, బిఆర్ఎస్ గెలిచిన గ్రామాల్లో ఫైళ్లు పెండింగ్‌లో పెడుతున్నారు. డ్రైనేజీలు, సిసి రోడ్లు, వీధి దీపాల వంటి అత్యవసర పనులకు కూడా నిధులు రాకపోవడంతో నూతన సర్పంచ్‌లు ప్రజలకు సమాధానం చెప్పుకోలేక ఇబ్బందులు పడుతున్నామని,గెలిచిన ఉత్సాహంతో గ్రామాన్ని అభివృద్ధి చేద్దామనుకుంటే,రూపాయి నిధులు రావడం లేదు. అధికార ఎమ్మెల్యే, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం ఉండటం లేదు. కేవలం బిఆర్ఎస్ ముద్ర ఉండటమే మాకు శాపంగా మారింది". ఏది ఏమైనా, అధికార – ప్రతిపక్షాల మధ్య సాగుతున్న ఈ 'నిధుల' పోరులో సామాన్య గ్రామస్థులు అభివృద్ధికి దూరమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. అభివృద్ధికి పార్టీల రంగు పులమడం సరికాదు. వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గా డా . కే.వి.కృష్ణారావు ఎన్నిక.



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గా డా . కే.వి. కృష్ణారావు ను ఎన్నికచేస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ ప్రకటించారు. తనికి ఇచ్చిన ఈ పదవి పట్ల డా.కే.వి. కృష్ణా రావు సంతోషము వ్యక్తం చేస్తూ , పదవిని ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు కి ప్రత్యేక ధన్యవాదాలను ,కృతజ్ఞతల ను తెలియ చేశారు. మున్ముందు రెట్టింపు ఉత్సాహం తో తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం,వారి సంక్షేమం కోసం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయించడం కోసం పోరాడుతానని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ గా పసుపులేటి నాసరయ్య ఎన్నిక.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ గా పసుపులేటి నాసరయ్య ను ఎన్నికచేస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ ప్రకటించారు. ఈ సందర్భంగా పసుపులేటి నాసరయ్య స్పందిస్తూ నాకు ఈ పదవి ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ కి , రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కే.వి. కృష్ణా రావు కి ప్రత్యేక ధన్యవాదాలను కృతజ్ఞతల ను తెలియ చేస్తున్నట్లు తెలిపారు. ఈ పదవిని ప్రకటించడం నాకు చాలా సంతోషంగా ఉందని,ఇకనుండి తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం,వారికి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయించడం కోసం ఉద్యమిస్తా నని అన్నారు.

## మార్కాపురం జిల్లాకు కాటమరాజు పేరు పెట్టాలి -- యాదవ్ సంఘాల డిమాండ్



**మార్కాపురం, ఫిబ్రవరి 27(క్రైమ్ మిర్రర్):** మార్కాపురం కేంద్రంగా ఏర్పడబోయే కొత్త జిల్లాకు "కాటమరాజు జిల్లా"గా పేరు ప్రకటించాలని యాదవ్ జేఏసీ జిల్లా యూత్ ప్రెసిడెంట్ సుధాకర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ, కాటమరాజు పేరు దక్షిణాది రాష్ట్రాల తెలుగు యాదవుల వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు జిల్లాలకు చారిత్రక మహనీయుల పేర్లు నామకరణం చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అందులో భాగంగా ఎన్.టి.ఆర్. జిల్లా, వైయస్సార్ జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లా, అన్నమయ్య జిల్లా వంటి జిల్లాలకు ప్రముఖుల పేర్లు పెట్టినట్లు తెలిపారు. అదే విధంగా మార్కాపురం కేంద్రంగా ఏర్పడనున్న జిల్లాకు కాటమరాజు పేరు ప్రకటించే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టేందుకు యాదవ్ సంఘాలు సిద్ధంగా ఉన్నాయని సుధాకర్ యాదవ్ స్పష్టం చేశారు. యాదవుల ఆత్మగౌరవానికి చిహ్నంగా కాటమరాజు పేరును నిలబెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 28-2-2026 9

# వాస్తవ -- అవాస్తవాలు తెలుసుకోకుండా, నిరాధార ఆరోపణలతో రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పై నోరు పారేసుకున్న మన తొలి వెలుగు రఘు ను తక్షణమే చట్ట రీత్యా శిక్షించాలి – బాణాల లక్ష్మణ్




**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ బ్యూరో) :** ఖమ్మంవెలుగుమట్ల భూదాన్ భూముల్లో వేసుకున్న ఇండ్ల తొలగింపు ప్రక్రియను నిరాధారమైన,సత్యదూరమైన కల్పితాలను సృష్టించి తుమ్మల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ గౌరవానికి భంగం కలిగిస్తు, తమ యూట్యూబ్ చానెల్ లో అసభ్యకర రీతిలో నోరు పారేసుకున్న మన తొలివెలుగు న్యూస్ చానెల్ రఘు మరియు ఇతర యూట్యూబ్ ఛానల్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నగర బీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేయడం జరిగింది తుమ్మల తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో అభివృద్ధి సంక్షేమం, తో ప్రజాసేవే పరమావధిగా భావిస్తూ జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మహనీయుడు పై ఇటువంటి చిల్లర ఆరోపణలతో వారి గౌరవానికి భంగం కలిగించడం తగదని వారు ఆవేదన వ్యక్తం చేశారు తన 40 ఏండ్ల రాజకీయ జీవితంలో ఎంతో మంది పేదలను ఆదుకుని ఈ జిల్లాలో వేలాదిమంది కి ఇండ్లు కట్టించి పేదోడి సొంతింటి కలను సాకారం చెందిన మహనీయుడు తుమ్మల అటువంటి తుమ్మల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన రఘు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోదుమూరు మధు, ధనాల రమణ బూర్లె లక్ష్మీ నారాయణ,బొమ్మా ఉదయ్, వల్లేపు ఉపేందర్, లక్కీ సాధే శంకర్ నల్లపుశ్రీనివాస్, శివా రెడ్డి పత్తికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలు.

**ముస్లిం సోదరుల ఉపవాస దీక్షలు విజయవంతం కావాలి: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

**కోదాడ : ఫిబ్రవరి 27 (క్రైమ్ మిర్రర్):** కోదాడ మున్సిపల్ 16వ వార్డ్ కౌన్సిలర్ ఏజాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొని రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు పుణ్య కార్యాలని అన్నారు. శు క్రవారం కోదాడ పట్టణంలోని 16 వ వార్డులో కౌన్సిలర్ ఎజాసుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందును ఆమె ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మైనార్టీలకు పెద్ద పీట వేశామన్నారు. కోదాడలో ఈద్గా, ఖబరస్తాన్, షాది ఖానా లకు లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేశామన్నారు. మైనార్టీలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. రంజాన్ మాసం పవిత్రమైందని, ముస్లింల ఉపవాస దీక్షలు విజయవంతం కావాలన్నారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చందర్ రావు,మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, , జిల్లా మాజీ కోప్షన్ సభ్యులు అల్తాఫ్ హుస్సేన్,కౌన్సిలర్లు షఫీ, కందుల కోటేశ్వరరావు, కర్రి సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అజీమ్ భాయ్, ప్రసాద్ రెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, సంపేట రవి తదితరులు ఉన్నారు.

# సింగరేణి అభివృద్ధిలో కార్మిక సంఘాల పాత్ర కీలకం



**ఉత్పత్తితో పాటు సంక్షేమానికి పెద్దపీట: ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ**

**మందమర్రి, ఫిబ్రవరి 27 (క్రైమ్ మిర్రర్):** సింగరేణి సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కార్మిక సంఘాల పాత్ర అత్యంత కీలకమని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు. శు క్రవారం మందమర్రి జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు గుర్తింపు కార్మిక సంఘం నాయకులతో 15వ స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో గత మీటింగ్‌లో చర్చించిన అంశాల పురోగతిపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకే పరిమితం కాకుండా, కార్మికుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. యూనియన్ నాయకులు ప్రస్తావించిన పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత విభాగాల అధికారులను ఆయన ఆదేశించారు. ఇప్పటివరకు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో యూనియన్లు అందించిన సహకారాన్ని జీఎం కొనియాడారు. భవిష్యత్తులో కూడా సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి ఇదే విధమైన తోడ్పాటును అందించాలని ఆయన కోరారు. యాజమాన్యం మరియు కార్మికులు సన్వయంతో పనిచేసినప్పుడే సంస్థ మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ఏఐటియుసి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దిశలో 'బోదులబండ' ధ్వని!

**సమస్యలపై గళమెత్తిన సర్పంచ్ నాగార్జున**

**పారిశుద్ధ్య కార్మికుల కొరతపై జిల్లా అధికారుల దృష్టికి..**

**రూ. 7.5 కోట్ల రోడ్డు పనులపై ఎంపీ, కలెక్టర్‌కు విన్నపం**

**తొలి సమావేశంలోనే ప్రత్యేకత చాటుకున్న నూతన సభ్యుడు**





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** ఖమ్మం జిల్లా అభివృద్ధి సమీక్షా వేదిక 'దిశ' సాక్షిగా ఒక గ్రామ సర్పంచ్ తనదైన ముద్ర వేశారు. నేలకొండపల్లి మండలం బోదులబండ సర్పంచ్, జిల్లా స్థాయి దిశా కమిటీ నూతన సభ్యుడు కట్టెకోల నాగార్జున శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాట పటిమను ప్రదర్శించారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ సమక్షంలో జరిగిన ఈ భేటీలో గ్రామీణ సమస్యలను ఏకరువు పెట్టి అందరి ప్రశంసలు అందుకున్నారు.

**పల్లె పారిశుద్ధ్యంపై 'గళం'**

గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సవాల్‌గా మారుతోందని, తగినంత మంది కార్మికులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని నాగార్జున బలంగా వినిపించారు. పల్లెలు ఆరోగ్యంగా ఉండాలంటే పారిశుద్ధ్య సిబ్బంది నియామకం తక్షణ అవసరమని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ, కలెక్టర్.. త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**రోడ్డు పూర్తి చేయండి!**

బోదులబండ నుంచి పైనంపల్లి వరకు మంజూరైన రూ. 7.5 కోట్ల రోడ్డు నిర్మాణ పనుల జాప్యంపై ఆయన మాట్లాడారు. ప్రజల రవాణా సౌకర్యార్థం ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. సర్పంచ్ విన్నపానికి స్పందించిన జిల్లా యంత్రాంగం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించింది.

పొంగులేటి అభిమానిగా ప్రస్థానం మొదలై... దిశ కమిటీ సభ్యుడి వరకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి వీరాభిమానిగా, క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ దయాకర్ రెడ్డికి సన్నిహితుడిగా గుర్తింపు పొందిన నాగార్జున.. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో 1,505 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచి రికార్డు సృష్టించారు. అతి తక్కువ కాలంలోనే జిల్లా స్థాయి కమిటీలో స్థానం సంపాదించి, తొలి సమావేశంలోనే తన వాగ్ధాటితో 'ప్రత్యేకం' అనిపించుకున్నారు. క్షేత్రస్థాయి సమస్యలను జిల్లా వేదికపైకి తీసుకెళ్లిన ఆయన తీరుపై సర్వత్రా అభినందనలు వ్యక్తమవుతున్నాయి.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు

**కోదాడ ఫిబ్రవరి 27 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ మున్సిపాలిటి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి. కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి ఎర్నేని కుసుమా వెంకటరత్నం బాబు శుక్రవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.సూర్యాపేట జిల్లాలో పేరున్న మున్సిపాలిటీ కోదాడ అని మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మునిసిపాలిటీ లో నెలకొని ఉన్న పలు సమస్యలను తీసుకెళ్లారు. కాగా జిల్లా కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్నేని వెంకట్ రత్నం బాబు ఉన్నారు.






# మున్సిపాలిటీ చైర్మన్ ని సన్మానించిన చిరకాల మిత్రులు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నికైన తంగళ్ళపల్లి వాణి రవికుమార్ ను సన్మానించిన చిరకాల మిత్రులు చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి,సముద్రాల శ్రీనివాస్,నారగోని శ్రీనివాస్ గౌడ్, బొందుగుల పార్థసారథి రెడ్డి,తదితరులు ఉన్నారు.

# ఎంఈఓగా బాధ్యతల స్వీకరణ... జి.శారదకు ఘన సన్మానం.



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండల విద్యావ్యవస్థలో కీలక మార్పు చోటుచేసుకుంది. మండల పరిధిలోని శివన్నగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రధానోపాధ్యాయురాలుగా విశేష సేవలు అందిస్తున్న జి. శారద పదోన్నతిపై శుక్రవారం ఎంఈఓగా బాధ్యతలు చేపట్టారు. మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కార్యాలయంలో, ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం, పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి గౌరవించారు. ఆమె రాకతో మండల విద్యాశాఖ మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నేతలు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇళ్లు కట్టుకుని పన్నులు చెల్లిస్తున్నా... రిజిస్ట్రేషన్ కోసం ప్రజల పరేషాన్..




**క్రైమ్ మిర్రర్ (రంగారెడ్డి జిల్లా ప్రతినిధి):** మాడ్గుల మండలంలో ఇండ్ల స్థలాలు కొనుగోలు చేసి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి, అనేక సంవత్సరాలుగా పన్నులు చెల్లిస్తున్న ప్రజలు ఇప్పుడు రిజిస్ట్రేషన్ విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.స్థలాలు విక్రయించిన పట్టాదారులు రెవెన్యూ రికార్డులను సకాలంలో సవరించకపోవడంతో, పట్టాదారు పాసుబుక్‌లలో భూమి ఇంకా వ్యవసాయ భూమిగానే కొనసాగుతోంది. దీంతో ప్రస్తుత యజమానులు రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ప్రక్రియల్లో ఆటంకాలు ఎదుర్కొంటున్నారు.గ్రామపంచాయతీ పన్నులు క్రమంగా చెల్లిస్తున్నప్పటికీ, భూమి స్వభావ మార్పు నమోదు కాకపోవడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అభ్యంతరాలు వస్తున్నాయని బాధితులు తెలిపారు. తమ తప్పు లేకపోయినా పట్టాదారుల నిర్లక్ష్యం కారణంగా ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇండ్ల స్థలాలుగా అమ్మిన భూములను వెంటనే వ్యవసాయ పాసుబుక్‌ల నుండి తొలగించి, రికార్డులను సరిచేయాలని మండల ప్రజలు రెవెన్యూ అధికారులను కోరుతున్నారు. బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో..

**భూదాన్ భూముల విషయంలో కేటీఆర్ వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన బాలసాని లక్ష్మీనారాయణ ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సీనియర్ కార్పొరేటర్ కమర్తపు మురళి**



ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో ): ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేఖరుల సమావేశంలో శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సీనియర్ కార్పొరేటర్ కమర్తపు మురళీ లు మాట్లాడుతూ భూదాన్ భూములపై ప్రతిపక్షాలు తలా ఒకమాట చెపుతున్నాయన్నారు...పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ వాళ్ళు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన విమర్శించారు..జిల్లా మంత్రులను మూర్ఖులంటున్న కేటీఆర్ అతి పెద్ద మూర్ఖుడని ఆయన మండిపడ్డారు..గత దీ=ూ ప్రభుత్వం లో పరిష్కారం చేయకపోవడం వల్లే ఇప్పుడు ఈ విషయం రాద్ధాంతం అయిందని ఆయన అన్నారు..ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ భూములకు పరిష్కారం చూపించబోతుందని ఆయన పేర్కొన్నారు..జిల్లా మంత్రులు పేదలకు వ్యతిరేకం కాదని ఆయన చెప్పారు..ఇందిరమ్మ రాజ్యంలో వారు మంత్రులుగా ఉండి పేద ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని ఆయన తెలిపారు. దళారుల మాటలు విని ఇక్కడ నివాసం ఉంటున్న వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి ప్రభుత్వం మంచి దారి చూపించే ప్రయత్నం చేస్తోందని ఆయన చెప్పారు..అర్హత ఉన్న వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన స్పష్టం చేశారు..ప్రతిపక్షలు ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలి కానీ ఇలా పేద ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన చెప్పారు..మూడు సంవత్సరాలు ఇక్కడే ఉండండి అని దీ=ూ నాయకులు వచ్చి మోస పూరిత మాటలు చెపుతున్నారని వారిలాగా మోసం చేసే ప్రభుత్వం కాదని ఆయన అన్నారు..ఇళ్ళు కోల్పోయిన అర్హులైన పేదలకు ప్రభుత్వ స్థలంలోఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమిని ప్రజా అవసరాలకు ఉపయోగిస్తామని ఆయన చెప్పారు.భూదాన్ భూముల్లో పేదల నుండి డబ్బులు వసూలు చేసిన వారిని శిక్షించాలని కలెక్టర్ ను కోరడం జరిగిందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మేయర్ పునుకొల్లు నీరజ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి,మూడుముంతల గంగరాజు యాదవ్ బచ్చలకూరి నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు..



## వికలాంగుడి వ్యాపారాన్ని దెబ్బతీసిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

### మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగ్రహం

గండిపేట(క్రైం మిర్రర్): నెక్నాంపూర్ డివిజన్ పరిధిలోని అల్కాపూర్‌లో గల మహాత్మాగాంధీ పార్కు వద్ద వికలాంగుడి చిరువ్యాపార సముదాయాలను ధ్వంసం చేయడం హేయమైన చర్య అని మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత మూడు రోజుల క్రితం ఒక వికలాంగుడు స్థానిక నాయకులకు హప్త మాములు ఇవ్వనందున మున్సిపల్ సిబ్బంది ఇబ్బంది పెట్టిన విషయం తెలిసిందే. శుక్రవారం ఒక బల్లపైన తన అమ్మకాలను కొనసాగిస్తున్నను మున్సిపల్ సిబ్బంది డిజాస్టర్ బండి తీసుకోని వచ్చి ఈ బల్లను చెల్లచెదారం చేసి తీవ్ర నష్టం తలపెట్టారన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తూ, అతనికి జరిగిన నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే డిప్యూటీ కమిషనర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

## తెలంగాణ విద్యా విధానం విద్యా రంగ పరిరక్షణ, ఉపాధ్యాయ గౌరవానికి భంగం కలిగించేలా ఉంది

### తపస్ రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ



గండిపేట(క్రైం మిర్రర్): విద్యా రంగ పరిరక్షణ, ఉపాధ్యాయ గౌరవానికి భంగం కలిగించేలా తెలంగాణ విద్యా విధానం నివేధిక ఉందని తపస్ రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా కమిషన్ చైర్మన్ సమర్పించిన నివేదికలో టీచర్లకు జీతాలు ఎక్కువగా ఉన్నాయి అనే అంశాన్ని పతాక శీర్షికగా ప్రచురించడం జరిగిందన్నారు. ఈ అంశం అత్యంత ఆక్షేపణీయమైనదని, ఉపాధ్యాయుల గౌరవాన్ని దెబ్బతీసేదిగా భావిస్తున్నామన్నారు. ఇలాంటి ప్పరకటనలు సమర్ధనీయం కాదన్నారు. విద్యా కమిషన్ పరిధిలో లేని అంశాన్ని ఈ విధంగా ప్రస్తావించడం సముచితం కాదన్నారు. విద్యా కమిషన్ ప్రధాన ఉద్దేశ్యం తెలంగాణ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థపై సమగ్రంగా అధ్యయనం చేసి, పాఠశాలల పరిస్థితులపై, విద్యార్థుల అభివృద్ధి మార్గాలపై, విద్యా ప్రమాణాల పెంపుపై, విద్యా రంగ పురోగతిపై సూచనలు, సిఫార్సులు ఇవ్వడం కావాలన్నారు. కానీ ఉపాధ్యాయుల జీతభత్యాల అంశాన్ని ప్రతికూలంగా ప్రమోషన్స్ గురించి, ప్రతిష్టత్మాకంగా ఏర్పాటు చేయనున్నా తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు రవాణా తల్లి తండ్రులు భరించేలా ప్రతిపాదించడం ప్రైవేట్ ను ప్రోత్సహించినట్లుగా ఉందన్నారు. ఇంకా అనేక అంశాలు పూర్తిగా పరిశీంచి ప్రభుత్వానికి సంఘ పక్షాన సూచనలు చేస్తామని తెలిపారు. విద్యా రంగ పరిరక్షణ కు ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడబడే తెలంగాణ విద్యా కమీషన్ ప్రతిపాదనలు తపస్ స్వాగతిస్తుందన్నారు. కానీ ఉపాధ్యాయ గౌరవానికి, విద్యా రంగానికి ఇబ్బంది గా ఉన్న అంశాలపై తపస్ స్పందిస్తుంది అని తెలిపారు. విద్యా కమిషన్ మన దేశ, రాష్ట్రముకు సంబందించిన మేధావుల గురించి ప్రముఖ విద్యా వేత్తల గురించి లేదా వారు ప్రస్తావన చేసిన విషయాలు ఎక్కడ ప్రస్తావన లేకుండా విదేశీయులను మేధావులుగా ప్రస్తావన చేసి దేశ గౌరవం కు అప్రతిష్ట చేసేలా చేశారు. ఇందులో డా. బి. ఆర్. అంబేద్క పేరు ప్రస్తావన చేయడం సంతోషించాల్సిన విషయంగా అభిప్రాయం వ్యక్తం చేశారు.

## కిస్మత్‌పూర్ శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### బీజేపీ సీనియర్ నాయకులు నీరుడు పవన్‌సాయి



గండిపేట(క్రైం మిర్రర్): శ్మశానవాటికల్లో ప్రజల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని బీజేపీ సీనియర్ నాయకులు నీరుడు పవన్‌సాయి అన్నారు. కిస్మత్‌పూర్‌లోని శ్మశానవాటికను శుక్రవారం స్థానికులతో కలిసి ఆయన పరిశీలించారు. మౌలిక సదుపాయాలు కరువైయ్యాయని స్తానిక ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. శ్మశానవాటికలో కనీస సదుపాయాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. స్తానాల గదులు, విశ్రాంతి గదులు సైతం లేవన్నారు. టాయిలెట్స్ లేక ప్రజలు అనేక అవస్తలకు గురవుతున్నారన్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోని శ్మశానవాటికలో అభివృద్ధి పనులను నిర్వహించాలన్నారు. ఈ పర్యటనలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# 24 గంటల్లోనే 9 తులాల బంగారం రికవరీ

**బ్యాంక్ సీసీ ఫుటేజ్ ఆధారంగా మహిళ గుర్తింపు -- బాధితురాలికి ఆభరణాల అప్పగింత**

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఫిబ్రవరి 27: బ్యాగ్‌లో నుండి జారిపోయిన 9 తులాల బంగారు ఆభరణాలను పోలీసులు 24 గంటలలోపే స్వాధీనం చేసుకుని బాధితురాలికి అప్పగించారు. ఈ విషయాన్ని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు.శుక్రవారం స్థానిక పోలీస్ సబ్‌డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాల ప్రకారం... ఈ నెల 23న ఉదయం సుమారు 11 గంటల సమయంలో కొమ్ము రాహేల్ కుమారి అనే మహిళ నాగార్జునసాగర్ ఫైలాన్ కాలనీలోని

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖకు తన బంగారు ఆభరణాలను భద్రపరచడానికి వెళ్లారు. అక్కడే బ్యాగ్‌ను పక్కన పెట్టి నీళ్లు తాగేందుకు వెళ్లి వచ్చేసరికి బ్యాగ్‌లో ఉంచిన బంగారు ఆభరణాల ప్లాస్టిక్ కవర్ కనిపించలేదు.ఈ ఘటనపై అదే రోజు రాత్రి ఫిర్యాదు అందడంతో విజయపురి టౌన్ ఎస్ఐ జి. ముత్తయ్య సెక్షన్ 303(2) బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేశారు.



బ్యాంక్ సీసీ ఫుటేజ్ ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు బంగారు ఆభరణాలున్న కవర్‌ను తీసుకెళ్లిన మహిళను ఫైలాన్ కాలనీకి చెందినదిగా గుర్తించారు. అనంతరం 24 గంటలలోపే ఆమె వద్ద నుంచి ఆభరణాలను రికవరీ చేసి బాధితురాలికి అప్పగించారు.

**రికవరీ చేసిన ఆభరణాల వివరాలు:**

- బంగారు నల్లపూసల గొలుసు -- 2 తులాలు 2 గ్రాములు
- బంగారు చంద్రహారం -- 1 తులం 6 గ్రాములు
- బంగారు పుస్తెల త్రాడు -- 3 తులాలు
- రెండు ఉంగరాలు -- 5 గ్రాములు
- ఆరు జతల చెవి దిద్దులు -- 14 గ్రాములు
- మొత్తం సుమారు 9 తులాల బంగారం స్వాధీనం చేసి యజమానికి అందజేశారు. ఈ కేసును డీఎస్పీ పర్యవేక్షణలో నాగార్జునసాగర్ సీఐ శ్రీనునాయక్, విజయపురి టౌన్ ఎస్ఐ ముత్తయ్య సిబ్బంది వేగంగా విచారణ జరిపి 24 గంటల్లోనే చేదించడంతో నల్లగొండ జిల్లా ఎస్పీ వారిని ప్రత్యేకంగా అభినందించారు.పోలీసుల అప్రమత్తత, వేగవంతమైన చర్యలతో బాధితురాలికి న్యాయం జరిగిందని డీఎస్పీ తెలిపారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తు సౌకర్యాలు కల్పిస్తున్నాం

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**



గండిపేట(క్రైం మిర్రర్): ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మండలంలోని నానాజీపూర్ గ్రామంలో బస్సు సర్వీస్ కోసం గ్రామస్తులు ముఖ్యంగా విద్యార్థులకు తీవ్ర ఇబ్బందిగా ఉందని తెలియజేయడంతో మొన్న జరిగిన సర్పంచ్ ఎలక్షన్‌లో బీజేపీ పార్టీ అభ్యర్థి తరపున మాట్లాడుతూ ప్రచారంలో గెలిచినా ఓడిన గ్రామానికి బస్సు సర్వీస్ తెప్పిస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. అన్న మాట ప్రకారం టీజీఎస్ఆర్‌టీసీ ఉన్నత అధికారులతో పలుమార్లు చర్చించి బస్సు సర్వీసు ప్రారంభానికి సిద్ధమైందన్నారు. శుక్రవారం బస్సు సర్వీస్ ప్రాంరభోత్సవ కార్యక్రమానికి సర్పంచ్ అభ్యర్థి, స్థానిక ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి బస్సు సర్వీస్‌ను ప్రారంభించారు. ఎన్నో రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు విద్యార్థులు, యువకులు హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సహకారం కూడా ఎంతగానో ఉందని వారికి మన అందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. గ్రామాలలో అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమవుతుందని మరోకసారి తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేష్‌రాజు, ఉప సర్పంచ్ విజయ్‌కుమార్, వంగ మహేందర్‌రెడ్డి, మునుగల రాజిరెడ్డి, వార్డు సభ్యులు మున్నూరు సిద్ధులు, మైలారం రాధికాశ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, సిద్ధేశ్వర్‌గౌడ్, సంతోష్‌కుమార్, వెంకటేష్‌గౌడ్, మైలారం దర్శన్, మైలారం కృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మనసును తాకిన ఘటన

గండిపేట(క్రైం మిర్రర్): అబూ అనే యువకుడు 25 ఫిబ్రవరి 2026న ఆరంఘర్ బస్ స్టాప్ సమీపంలో మరణించాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. రాజేంద్రనగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, గుర్తు తెలియని మృతదేహంగా భావించి ఉస్మానియా మోర్చరీకి తరలించారు. మోర్చరీలో పనిచేస్తున్న ఒక సిబ్బంది అతన్ని గుర్తించి, అతని ఫోటోను మెయిలార్దేవ్‌పల్లి గణేష్ అనే యువకుడికి పంపాడు. గణేష్ ఆ ఫోటోను ప్రాంతంలో షేర్ చేశాడు. అక్కడి నుండి ఆ ఫోటో మొహమ్మద్ ఖదర్ (కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ, మైనారిటీస్) కు వాట్సాప్ ద్వారా చేరింది. తక్షణమే చర్యలు ప్రారంభమయ్యాయి. అతని తల్లిని వెతికారు. అతని బావను గుర్తించి తీసుకువచ్చి, అతని ద్వారా అన్నయ్య నంబర్ తీసుకుని కుటుంబ సభ్యులను ఆసుపత్రికి పిలిపించారు. ఆసుపత్రి వారు వారిని రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ కు పంపించారు. అక్కడ ఫిర్యాదు నమోదు చేసి, మరుసటి రోజు పంచనామా నిర్వహించారు. మొహమ్మద్ ఖదర్ తన సహచరులతో కలిసి ఆసుపత్రికి వెళ్లి అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, అక్కడే కఫన్, గుస్లు ఏర్పాట్లు చేశారు. మెయిలార్దేవ్‌పల్లి మస్జిద్‌లో జనాజా నమాజ్ నిర్వహించి, ఆరంఘర్ సమీపంలోని ఖబ్రస్తాన్‌లో సమాధి చేశారు. మరణించిన అబూ తన తల్లితో బస్ స్టాప్ వద్దే నివసించేవాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆటో డ్రైవర్‌గా పని చేసేవాడు.ఈ సేవలో ముందుకు వచ్చి సహాయం చేసిన మొఘల్స్ కాలనీ వెల్ఫేర్ సొసైటీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.